# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 28 నవంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 201 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:22 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com


## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

న్యూఢిల్లీ, నవంబర్ 27(ప్రజాజ్యోతి): భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టబోతున్నది. వీనస్‌తో పాటు గగన్‌యాన్, చంద్రయాన్–3 ప్రాజెక్టులకు సిద్ధమవుతున్నది. 2028లో ఇస్రో శుక్రయాన్ మిషన్ ప్రయోగించనుండగా.. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిందని ఇస్రో డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ తెలిపారు.

మిగతా 2లో..

## ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయండి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు

నిర్మల్, నవంబర్ 27(ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లాలోని ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థులతో చర్చించిన కలెక్టర్... ఫ్యాక్టరీ పనులు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ

మిగతా 2లో..

## రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు

# మత మార్పిడి

### మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే
### మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి
### మత మార్పిళ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించం
### మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు





న్యూఢిల్లీ, నవంబర్ 27(ప్రజాజ్యోతి): హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని అప్పర్ డివిజన్ కర్క్ పోస్ట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తున్నానని, అందుకే ఎస్సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్ క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత

మిగతా 2లో..

**మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్ పేర్కొంది. ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీనపరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది.**

## నియోజకవర్గఅభివృద్ధికి నిధులు ఇవ్వండి

### బాసర అమ్మవారి దర్శనానికి రావాలని అవ్వవహనం ప్రధాని మోదీ ని కోరిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

ముధోల్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి): ముధోల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఎమ్మెల్యే పవార్ రామారావు



పటేల్ కోరారు. బుధవారం తెలంగాణ బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలతో కలిసి.ఆయన ఢిల్లీ బయలుదేరిన సందర్భంగా ప్రధానికి చెప్పిన అంశాలను వివరించారు. ముధోల్ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని,బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నచోట కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాత వైఖరి

మిగతా 12లో..

## గౌతమ్ అదానీపై గందరగోళం..

- లోక్‌సభలో విపక్షాల గందరగోళం
- అదానీ విషయంలో కేంద్ర సర్కార్ వైఖరి ఏమిటో చెప్పాలి
- సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా చర్చ
- అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం సీరియస్
- కఠినమైన చట్టాలను రూపొందించాన్న మంత్రి అశ్విని వైష్ణవ్



న్యూఢిల్లీ, నవంబర్ 27(ప్రజాజ్యోతి): అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్ అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా

మిగతా 2లో..

## మోదీ నిర్ణయమే

# ఫైనల్..

### మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు

### ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు

ముంబై, నవంబర్ 27 (ప్రజాజ్యోతి): మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, రాష్ట్రపు అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన తనకు ఎలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదవిపై ఎలాంటి నిర్ణయమైనా ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిర్ణయమే తుది నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. బుధవారం థానేలో తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు."పోరాటం నా రక్తంలో ఉంది,"అని ఏక్‌నాథ్ చెప్పారు. మహాయుతి గెలుపు కోసం ఆయన పలు సంవత్సరాల పాటు కార్యకర్తగా పనిచేసినట్లు పేర్కొన్నారు." నేను ఒక కార్యకర్తగా పని చేసి ఒక కార్యకర్తలా చెప్పులు అరిగేలా తిరిగానని పేర్కొన్నారు"అని తెలిపారు.



మిగతా 2లో..

# చనిపోతేగానీ స్పందించరా!?

### పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి): నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా? అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదంటూ తలంటింది. ఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరఫున న్యాయవాది హైకోర్టుకు తెలుపగా.. ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం సమయం ఎందుకని నిలదీసింది. హైకోర్టు ఆదేశిస్తేనే అధికారులు పని చేస్తారా? అని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఐదు నిమిషాల్లో హాజరవుతారని హైకోర్టు చెప్పింది. అధికారులకు కూడా పిలున్నారని..



మిగతా 12లో..

## కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

### మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానానిదే నిర్ణయం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 27(ప్రజాజ్యోతి): తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉ



ండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు.

మిగతా 12లో..

## ఫోన్‌ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు

### తిరుపతన్న బెయిల్ పిటిషన్ డిసెంబర్ 18వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 27 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపిందో అందరికీ తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీసు అధికారులు బెయిల్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వారికి ప్రతీసారీ నిరాశే మిగులుతోంది. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీస్ అధికారి తిరుపతన్న తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం అదనపు ఎస్పీ తిరుపతన్న సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమయం కోరింది. దీంతో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం కౌంటర్ దాఖలుకు రెండు వారాల సమయం ఇస్తూ.. తదుపరి విచారణ డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ తిరుపతన్నను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించలేదు. తిరపతన్నకు బెయిల్ రద్దు చేస్తూ హైకోర్టు

మిగతా 12లో..

## ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా మధ్య కాల్పులపై కీలకమైన పరిణామం

కాల్పుల విరమణ ఒప్పందాన్ని ప్రకటించిన బైడెన్

12లో

## ఆకర్షణీయమైన వేదికలుగా పర్యాటక కేంద్రాలు

### సాహస జల క్రీడల కోసం అభివృద్ధికి అడుగులు 34 జలవనరుల్లో స్పీడ్, హౌస్‌బోట్లు ఏర్పాటుకు చర్యలు

హైదరాబాద్, నవంబర్ 27(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని నదుల బ్యాక్‌వాటర్లు, రిజర్వాయర్లు, చెరువులను సాహస జల క్రీడల కోసం ఆకర్షణీయమైన వేదికలుగా మారుస్తున్నట్లు పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రకటించింది. ఈ లక్ష్యంతో,

మిగతా 12లో..

## సచివాలయ ఉద్యోగులకు ఊహించని షాక్

### వ్యక్తిగత సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ఉపయోగంపై పరిమితులు

హైదరాబాద్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి): తెలంగాణ సచివాలయంలో ఉన్నతాధికారులకు, ఉద్యోగులకు షాక్ తగిలింది. సీఎస్ శాంతి కుమారి ఇటీవల జారీ చేసిన కొన్ని వినూత్న ఉత్తర్వులు

మిగతా 12లో..

## దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన

# రేవంత్ రెడ్డి

### లగచర్లలోనూ తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గిపో

- వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం పడిపోదు
- నవంబర్ 30 నుంచి బీఆర్ఎస్ 'గురుకుల బాట
- డిసెంబర్ 7 వరకు కొనసాగిస్తాం
- విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టింది
- సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదు
- ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, నవంబర్ 27(ప్రజాజ్యోతి): తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి లగచర్లలోనూ లెంపలేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.వెంటనే లగచర్లలో... అల్లుడి కోసం... అదానీ కోసం... ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల

మిగతా 2లో..

## వరంగల్ జిల్లాలో జడ్పీల గందరగోళానికి తెర

### అర్బన్, రూరల్ జిల్లా పరిషత్తుల్లో మార్పులు హనుమకొండ, వరంగల్ జడ్పీల ఏర్పాటు

### స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

వరంగల్, నవంబర్ 27(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల పునర్విభజనలో భాగంగా వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలు ఏర్పాటు చేయగా.. ఆ తరువాత కొంత కాలానికి మండలాల మార్పులు, చేర్పులతో వాటి పేర్లు హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా మార్చిన విషయం తెలిసిందే. కానీ జడ్పీల్లో మార్పులు చేయకపోవడంతో ఇన్ని రోజులు హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్ గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గా కొనసాగింది. దీంతో ప్రజలు, ప్రజా ప్రతినిధులతో పాటు ఆఫీసర్లలో కూడా గందరగోళం నెలకొంది. ఇప్పటికే జిల్లా ప్రజా పరిషత్తు పాలకవర్గాల గడువు ముగిసిపోవడం, తొందర్లోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించనున్న తరుణంలో ప్రభుత్వం మారిన మండలాల పరిధిలోనే హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాత్రి జీవో ఎంఎస్ నెంబర్ 68ను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2016లో జిల్లాల పునర్విభజన చేపట్టింది.

మిగతా 2లో..

# నాది బీజేపీ డీఎన్ఏ..

### ప్రశ్నిస్తే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారు ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్, నవంబర్ 27(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది



ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు తప్ప ఏమీ సాధించలేదని అన్నారు. సమస్యలపై మాట్లాడితే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారని... తన డీఎన్ఏ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. మిగిలిన వారి మాదిరి 10 పార్టీలు మారిన డీఎన్ఏ తనది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను డిసెంబర్ 1 నుంచి 5 వరకు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్రం నష్టపోతుందని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపడుతోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిర్మాణాత్మక పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు.

# సంపాదకీయం

## విశాఖ రైల్వే జోన్ వల్ల ఎన్ని ఉద్యోగాలు వస్తాయి?

విశాఖపట్నం కేంద్రంగా ఉన్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణానికి రైల్వేశాఖ టెండర్లను ఆహ్వానించింది. అర్హత కలిగిన సంస్థలు డిసెంబర్ 27లోగా టెండర్లు దాఖలు చేయాలని ప్రకటనలో ప్రభుత్వం పేర్కొంది. టెండర్లు దక్కించుకున్న సంస్థలు రెండేళ్లలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని తెలిపింది. ఎన్నో ఏళ్లుగా విశాఖ రైల్వే జోన్ కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయి. ఇప్పుడు దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణం కోసం టెండర్ల ఆహ్వానించడం వరకు ప్రక్రియ వచ్చింది. టెండర్ల ప్రక్రియ మొదలు కావడంతో ఇక రైల్వే జోన్ పనులు మొదలైనట్లేనా? రైల్వే జోన్ పనులు మొదలవ్వడమంటే పెద్ద పెద్ద కార్యాలయాలు కట్టి, ఆ తర్వాత పనులు ప్రారంభించడం కాదు. విశాఖలోని వాల్తేరు రైల్వే డివిజన్‌కు అనేక స్థలాలు, భవనాలు ఉన్నాయి. వాటిలో మొదలు పెట్టినా చాలు. ఏదీ ఏమైనా దక్షిణ కోస్తా రైల్వే పనులకు టెండర్లను పిలిచే వరకు ప్రస్తుతం అడుగు పడింది కాబట్టి, అనుకున్న సమయానికి పనులు పూర్తయ్యేట్టు చూస్తే చాలు. కార్యాలయాల నిర్మాణానికి రెండేళ్ల గడువు విధించింది రైల్వేశాఖ. కానీ ఆ తర్వాత కూడా 'అనివార్య కారణాల వలన' అంటూ పనులు నిలిపివేయడం, కాలపరిమితి పెంచడం లాంటివి చేయొద్దు. ఇలాంటివి జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అప్పుడే ప్రజలు విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నమ్ముతారు. ప్రస్తుత టెండర్లను ఆహ్వానించిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయాలను రూ. 149.16 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. గతంలో రైల్వేశాఖకు ఏపీ ప్రభుత్వం కేటాయించిన ముడసర్లోవలోని 52 ఎకరాల స్థలంలోనే ఈ నిర్మాణాలు జరగనున్నాయి. రిజర్వాయర్ పక్కనే ఉండటంతో ఏమైనా ఇబ్బందులు వస్తాయేమోనని గతంలో రైల్వేశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అయితే అటువంటి ఇబ్బందేమీరాదని రాష్ట్రప్రభుత్వం స్పష్టతనివ్వడంతో ఇప్పుడు ఆ భూములను ఖరారు చేసింది. మొత్తం 11 అంతస్తుల్లో భవన నిర్మాణం జరగనుంది. ఇందులో రెండు సెల్లార్ పార్కింగ్ ఎ÷-లోర్లు ఉంటాయి. క్కడ దక్షిణ కోస్తా జోన్ జనరల్ మేనేజర్ కార్యాలయం, ఇతర ఉన్నతాధికారుల ఆఫీసులు ఉంటాయి. జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలంటే ఒక జనరల్ మేనేజర్, ఆయన సపోర్టింగ్ స్టాఫ్ కొన్ని కార్యాలయాలు ఉంటే చాలు. మొత్తంగా దీనికి 2 వేల మంది ఉద్యోగులు అవసరమవుతారు. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించే నాటికి వారి సంఖ్య క్రమంగా 3 వేలకు చేరుతుంది. ఇప్పటికే ఇక్కడ పని చేస్తున్న వారు కొందరు ఉన్నారు కాబట్టి, చాలా తక్కువ మంది ఉద్యోగులు కొత్తగా అవసరమవుతారు. వీరందరూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఆపరేటింగ్ డిపార్ట్‌మెంట్, కంట్రోల్ రూం, ఆడిటోరియం, మెకానికల్.. ఇలా మొత్తం 18 రకాల విభాగాలు, దానికి సంబంధించిన అనుబంధ కార్యాలయాలలో పని చేస్తుంటారు. మొత్తానికి త్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఇప్పటికైనా సాకారమవటం హర్షనీయం. దానీ కేసుపై ఏపీలో ఎందుకింత నిశ్శబ్దం గన్ హయాంలో చాయ్, సమోసాల కోసం పెట్టిన ఖర్చు మీదే నానా రచ్చ చేస్తున్న తెలుగుదేశం నేతలు, అదానీ – జగన్ వివాదంలో ఎందుకు సైలెంట్ గా ఉన్నారనేది ఆసక్తిని రేపుతోంది. అసెంబ్లీలో మొక్కుబడిగా అది కూడా అదానీ ప్రస్తావన లేకుండా చంద్రబాబు చేసిన ప్రకటన తప్ప తెలుగుదేశం నేతల నుంచి సౌండ్ లేదు. దేశంలోనే ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారంటూ అమెరికాలో కేసు నమోదైంది. అమెరికాలో పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బును భారత్‌లోని వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలకు లంచాలు ఇచ్చేందుకు వినియోగించారనేది ప్రధాన ఆరోపణ. ఆ లంచాల్లో 80 శాతానికి పైగా అప్పటి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఇచ్చినట్టు కూడా అందులో పేర్కొన్నారు. నిర్దిష్టంగా చెప్పుకుంటే సోలార్ విద్యుత్ ఒప్పందాల కాంట్రాక్టులను దక్కించుకునేందుకు దేశంలోని ఐదు రాష్ట్ర ప్రభుత్వాలకు 2,029 కోట్ల రూపాయలు లంచాలు ఇవ్వగా, ఆంధ్రప్రదేశ్‌లోని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఒక్కరికే 1,750 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు అమెరికా ప్రాసిక్యూటర్ ఈ కేసుపత్రాల్లో పేర్కొన్నారు. ÷న్న చిన్న విషయాలకే అగ్గి బుగ్గి అన్నట్టుండే ఆంధ్ర రాజకీయాల్లో ఎంత వివాదం రేగాలి? ఎంత చర్చ రచ్చ ఉంటుందనుకోవాలి? కానీ అటువంటిదేమీ లేదు. తప్పదన్నట్టు అసెంబ్లీలో ముక్తసరిగా మాట్లాడి ముగించిన చంద్రబాబు రెస్పాన్స్ తప్ప, రాష్ట్ర అసెంబ్లీలో ఒక్క సీటు కూడా లేని కాంగ్రెస్ స్పందన తప్ప ముఖ్యమైన పార్టీల నుంచి అంతులేని సైలెన్స్.దానీ ఎపిసోడ్, అందులోనూ ఆంధ్రతో ఉన్న బంధం గురించి జాతీయ స్థాయి మీడియాలో చర్చ జరుగుతున్న వేళ అసెంబ్లీలో చంద్రబాబు క్లుప్తంగా స్పందించారు. జగన్ మీద ఎప్పుడూ మాట్లాడే ఆరోపణలకే పెద్దపీట వేసి అదానీ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీకి గౌతమ్ అదానీ అత్యంత దగ్గరి వ్యక్తి. ఇక ఎన్‌డీఏలోనూ చంద్రబాబు ఉన్నారు. నరేంద్ర మోడీతో ఆయన రాజకీయ సావాసం చేస్తున్నారు. ఇటు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలోనూ టీడీపీ, బీజేపీలు భాగస్వాములు. ఇప్పుడు అదానీ మీద ఆరోపణలు చేస్తే నరేంద్ర మోదీ మీద మాట్లాడినట్లే అనుకోవచ్చు. అందువల్ల చంద్రబాబు నాయుడు అదానీ ఇష్యూ గురించి మాట్లాడేందుకు పెద్దగా ఇష్టపడటం లేదనిభావించాలి. చంద్రబాబు నాయుడు మౌనంగా ఉండటానికి మరొక కారణం కూడా ఉంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం సంక్షేమంపై దృష్టి పెడితే, ఇప్పుడు చంద్రబాబు పారిశ్రామిక రంగంపై దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో చాలా చోట్ల అదానీ గ్రూప్ పెట్టుబడులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు నుంచి ఈ విషయంపై తీవ్రంగా స్పందన ఆశించలేం. మొత్తంగా ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి, అటు ప్రధాని నరేంద్ర మోదీకి ఇబ్బంది కలగకుండా ఉండటానికి చంద్రబాబు నాయుడు నామమాత్రంగా స్పందించారని అనుకోవచ్చు. ఏదేమైనా అదానీ ముడుపుల కేసు విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారు. ఆయన రాజకీయ ప్రత్యర్థి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం 1,750 కోట్ల రూపాయలు అదానీ నుంచి డబ్బులు తీసుకుందని చంద్రబాబు నాయుడుకు వకాల్తా పుచ్చుకునే మీడియా సంస్థలు వార్తలు ప్రచురిస్తున్నాయి. కానీ చంద్రబాబు గట్టిగా మాట్లాడలేని స్థితిలో ఉన్నారు. ఎందుకంటే జగన్ గురించి మాట్లాడితే అదానీ గురించి మాట్లాడినట్టే.. అంటే అద్గి÷నైల్‌గా నరేంద్ర మోడీ గురించి మాట్లాడినట్టే. ఇది బాబుకు ఇరకాటమే. వాస్తవంగా చూస్తే చంద్రబాబు సీరియస్‌గానే స్పందించాలి. ఎందుకంటే ఆ ఆరోపణ చిన్నది కాదు. గత ప్రభుత్వంలోని కీలక అధికారి తీసుకున్నారన్నది నిజమే అయితే అది ప్రజల సొమ్ము.. ఈ విషయమై చంద్రబాబు కేసు కూడా పెట్టొచ్చు. కానీ అదానీకి దెబ్బ తగిలితే భారత ఆర్థిక వ్యవస్థకు దెబ్బ తగిలినట్లుగా భావిస్తున్న బీజేపీతో బాబు కలిసి ఉండటం వల్ల అదానీ వ్యవహారంలో ఆయన ఇరకాటంలో పడ్డారు. క ఈ ఆరోపణల మీద వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎక్కడా నేరుగా స్పందించలేదు. ఆ ఆరోపణలు వచ్చిన మరుసటి రోజు ఆయన బెంగళూరుకు వెళ్లిపోయారు. ఆదానీ ముడుపులు ఇచ్చినట్టు మీడియాల్లో వచ్చిన వాదనలు, వార్తలపై పార్టీ పరంగా వివరణ, ఖండన మాత్రం నాలుగురోజుల కిందటే వెలువడింది. ఆ తర్వాత మాజీ మంత్రి పేర్ని నాని మీడియా సమావేశం నిర్వహించి వివిధ మీడియాల్లో వస్తున్న కథనాలను, వార్తలను ఖండించారు.

## రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

మొదటిపేజీ తరువాయి..

క్రిస్టియన్‌గా మతం మార్పినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషన్‌రకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది. అందుకే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతించమని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.



## గౌతమ్ అదానీపై గందరగోళం..

మొదటిపేజీ తరువాయి..

విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు.అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదిస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెఠ్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు.రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటోరియల్ కంటెంట్‌ను తనిఖీ చేయడానికి ప్రత్యేకంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడియాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదంటూ తెలిపారు. యూజర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరిస్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు. ఈ సమస్యను పార్లమెంటు స్టాండింగ్ కమిటీ టేకప్ చేస్తుందని.. కఠినమైన చట్టాలను రూపొందించాలని తాను కోరుకుంటున్నానని అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అసభ్యకరమైన కంటెంట్‌ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నొక్కిచెప్పారు.

## మోదీ నిర్ణయమే ఫైనల్..

మొదటిపేజీ తరువాయి..

పార్టీకి వచ్చిన విజయం గురించి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు మహావికాస్ అఘాడీ కూటమిని తిరస్కరించిన విషయం మీద శింధే వ్యాఖ్యానించారు. "మా దృష్టిలో ముఖ్యమంత్రి అంటే ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న వ్యక్తి," అని ఆయన చెప్పారు. తాను ఎప్పటికీ అధికారికంగా ఒక ముఖ్యమంత్రిగా ప్రవర్తించలేదని, ఒక సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య తిరిగానని చెప్పారు. ఆయన ఒక రైతు కుటుంబం నుండి వచ్చారని, పేదల కష్టాలను బాగా అర్థం చేసుకునే వ్యక్తిగా ఉన్నారని వెల్లడించారు. "జీవితంలో ఎన్నో అడ్డంకులు చూశాను," అని ఆయన తెలిపారు. మహారాష్ట్ర అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, బాల్ థాక్రే ఆశయాలను కొనసాగించగలిగే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఆయనకు ప్రధాని మోదీ నుండి పూర్తిగా మద్దతు ఉందని అన్నారు."ప్రమోషన్ల కోసం అనవసరంగా వార్తల్లో ఉండాలని నాకు అభిరుచి లేదు," అని స్పష్టం చేశారు. తన సహచర మంత్రులతో కలిసి తాను 24/7 పనిచేశామని, ఇకపై ముఖ్యమంత్రిగా ఎవరు నియమించబడతారో బీజేపీ హైకమాండ్‌నే నిర్ణయించాల్సి ఉందని చెప్పారు."ముఖ్యమంత్రి పదవిపై మోదీ,అమిత్ షా వారు తీసుకునే నిర్ణయమే తుది నిర్ణయమని, ఎవరైనా నిర్ణయం తీసుకున్నా, నేను అది అంగీకరించి, వారికోసం పనిచేస్తానని" అన్నారు.

## వరంగల్ జిల్లాలో జడ్పీల గందరగోళానికి తెర

మొదటిపేజీ తరువాయి..

ఇందులో ఉమ్మడి వరంగల్ ను మొదట ఐదు జిల్లాలుగా విభజించింది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఏర్పాటు చేయగా.. 2019లో మరోసారి జిల్లాల పునర్విభజన చేపట్టి ములుగు జిల్లాను కూడా ఏర్పాటు చేసింది. ఉమ్మడి వరంగల్ లో ఆరు జిల్లాలు ఏర్పాటయ్యాయి. ఇదిలాఉంటే వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల ఏర్పాటు సమయంలోనే కొంత అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రెండు జిల్లాలను ఒకటిగా చేయాలనే డిమాండ్లు వినిపించాయి. కానీ ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల పేరునైనా మార్చాలనే వాదనలు వినిపించాయి.దీంతో 2021 జూన్ లో హనుమకొండలో నిర్మించిన కలెక్టరేట్ ఓపెనింగ్ కోసం వచ్చిన అప్పటి సీఎం కేసీఆర్.. రెండు జిల్లాల పేరును మార్చుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 2021 ఆగస్టు 12న మండలాల మార్పులు, చేర్పులతో వరంగల్ అర్బన్ జిల్లాను హనుమకొండ జిల్లాగా, వరంగల్ రూరల్ జిల్లాను వరంగల్ జిల్లాగా మారుస్తూ ఆ వెంటనే ఉత్తర్వులు కూడా ఇచ్చారు. కానీ మండలాలు మారినా జడ్పీల విభజన జరగకపోవడంతో హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్ గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గానే కొనసాగుతూ వచ్చాయి. దీంతో కొంతమేర గందరగోళం ఏర్పడింది.వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ రెండు జిల్లాల పరిధిలో మొత్తంగా 27 మండలాలు ఉన్నాయి. కాగా వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ నుంచి హనుమకొండ, వరంగల్ జిల్లాల ఏర్పాటు సమయంలో 14 మండలాలతో హనుమకొండ రెవెన్యూ జిల్లాగా ఏర్పాటైంది. 13 మండలాలతో వరంగల్ రూరల్ జిల్లా ఆవిర్భవించింది.కానీ అప్పటికే జిల్లా పరిషత్తు పాలక మండళ్లు కొనసాగుతుండగా, ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయకుండానే పాత పద్ధతిలోనే జడ్పీలను కొనసాగించింది. వాస్తవానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి హనుమకొండ జిల్లాలో వచ్చే రెండు మండలాలు, వరంగల్ జిల్లాకు చెందిన రెండు మండలాలను మినహాయించి ప్రత్యేకంగా 12 మండలాలతో హనుమకొండ, 11 మండలాలతో వరంగల్ జడ్పీలను ఏర్పాటు చేయాల్సి ఉంది. హనుమకొండ జిల్లా పరిధిలో హనుమకొండ, కాజీపేట మండలాలు, వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్, ఖిలావరంగల్ మండలాలు పూర్తిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే ఉన్నాయి. ఆ మండలాలు పోనూ హనుమకొండ జిల్లా పరిధిలో 12, వరంగల్ జిల్లా పరిధిలో 11 మండలాలు ఉన్నాయి. ఇప్పుడు అవే మండలాలలో జడ్పీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.దాని ప్రకారం హనుమకొండ జిల్లా పరిషత్తు పరిధిలో 12 మండలాలు ఉండగా.. అందులో ఐనవోలు, హసన్ పర్తి, ధర్మసాగర్, వేలేరు, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, శాయంపేట మండలాలు ఉన్నాయి. వరంగల్ జడ్పీ పరిధిలో 11 మండలాలు ఉండగా.. అందులో గీసుకొండ, సంగెం, వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, నర్సంపేట, చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం, నెక్కొండ మండలాలున్నాయి.

## దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని పేర్కొన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాల్సి ఉందన్నారు.ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ళ ముందు ఉందని కేటీఆర్ రాసుకొచ్చారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని ఆరోపించారు.తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని... ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తమవుతోందన్నారు. ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం... వారి మనోభావాలను గౌరవించడమనేది పాలకుడి ప్రాథమిక విధి అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే... సొంత నియోజకవర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేడన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.

## అర్ధరాత్రి వేళ 'ఆపరేషన్ చబుత్ర'

### ఆకతాయిల ఆటకట్టించిన నల్గొండ పోలీసులు

నల్గొండ, నవంబర్ 27(ప్రజాజ్యోతి): ఆపరేషన్ చబుత్ర తో నల్గొండ జిల్లా పోలీసులు ఆకతాయిల ఆటకట్టించారు.అర్ధరాత్రి వేళ పకడ్బందీగా ఆపరేషన్ చబుత్రను చేపట్టారు. ఆవారా గా తిరుగుతున్న 84 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. 48 బైకులు, 5 కార్లు, 3 ఆటోలు, 80 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. 24 డ్రంకెన్ డ్రైవ్ కేస్ లు నమోదయ్యాయి.అర్ధరాత్రి పూట ఆవారాగా తిరుగుతున్న ఆకతాయిల ఆటకట్టించేందుకు నల్గొండ పోలీసులు కొత్త ఆపరేషన్ మొదలు పెట్టారు. ఆపరేషన్ చబుత్ర పేరున చేపట్టిన ఆపరేషన్ లో అర్ధరాత్రిళ్లు ఆరుబయట అరుగుల మీద కూర్చొని బాతాకానీలు కొడుతున్న ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నారు.మంగళవారం అర్ధరాత్రి నల్గొండ జిల్లా కేంద్రంలో నల్గొండ డీఎస్పీ కె శివరాం రెడ్డి, వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నలుగురు సిఐలు, 12 మంది ఎస్సైలు, 80 మంది కానిస్టేబుల్ మొత్తం 10 చెకింగ్ బృందాలుగా, 10 పెట్రోలింగ్ పార్టీలుగా నల్గొండ పట్టణాన్ని అష్టదిగ్బంధం చేశారు. రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 84 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ చేశారు. వీరందరి నుంచి 48 బైకులు, 5 కార్లు, 3 ఆటోలు, 80 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన 24 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.అర్ధరాత్రి అరుగుల (చబుత్ర) మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాసులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై పోలీసులు ఫోకస్ పెడుతున్నారు. తప్ప తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతూ.. గొడవలు సృష్టిస్తున్న, అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించమని పోలీసు అధికారులు హెచ్చరించారు. అలాగే ఇప్పుడు జరుగుతున్న నేరాల్లో ముఖ్యంగా మైనర్లు, 30 సంవత్సరాల లోపు ఉన్నవాళ్లే అధికంగా ఉంటున్నారని, వీళ్లకు కౌన్సిలింగ్ ఇస్తామని ప్రకటించారు." నల్గొండ పట్టణాన్ని నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. దీనికి పట్టణ వాసులు సహకరించాలి.." అని నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి కోరారు. మంగళవారం రాత్రి పట్టుబడిన వారందరినీ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని టిటిఐ సెంటర్ లో వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. అర్ధరాత్రి సమయంలో ఎలాంటి కారణం లేకుండా ఆవారాగా తిరగడం, తాగి వాహనం నడపడం వల్ల జరిగే నష్టాల గురించి మరో సారి కూడా కౌన్సిలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## ఖమ్మం జిల్లాలో వృద్ధ దంపతుల దారుణ హత్య!

ఖమ్మం, నవంబర్ 27(ప్రజాజ్యోతి): ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కేంద్రంలో వృద్ధ దంపతులు దారుణ హత్యకు గురయ్యారు. నిద్రిస్తున్న ఇద్దరినీ దిండుతో మోది హత్య చేసినట్లు భావిస్తున్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఎర్ర వెంకటరమణ (68), కృష్ణకుమారి (62) అనే దంపతులు నివాసం ఉంటున్నారు. ఈ దంపతులిద్దరినీ మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హతమార్చారు. బుధవారం మధ్యాహ్నం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విషయం బయటికి తెలిసింది. ఇంట్లో దంపతులు ఇద్దరే ఉండటాన్ని అదునుగా భావించిన దుండగులు బంగారు నగలు, నగదు కోసమే హత్య చేసి ఉంటారని తొలుత భావించారు. కాగా హత్య అనంతరం ఇంట్లో బంగారం, నగదు ఎక్కడివి అక్కడే ఉండటంతో ఇవి పక్కా ప్రణాళికతో జరిగిన హత్యలుగా పోలీసులు అంచనా వేస్తున్నారు. వెంకటరమణకు పెరాలసిస్ ఉండటంతో కాస్త ఆదరవు కోసం ఇంట్లోని ఒక గదిని గుర్తు తెలియని వ్యక్తులకు కిరాయికి ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. కాగా దంపతుల హత్య అనంతరం వారు కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. ఇటు క్లూస్ టీం బృందం కూడా పరిశీలన జరుపుతోంది. కాగా ఇంటి సమీప ప్రాంతంలోనే కారం పొడి డబ్బాతో పాటు శీతల పానీయాల బాటిల్స్ లభించడంతో అనుమానంతో వాటిని సేకరించారు. ఎలాంటి ఆధారాలు దొరక్కుండా ఇంటి చుట్టూ కారం పొడి చల్లినట్లు ఆనవాళ్లు కనిపించాయి. అయితే వృద్ధులైన ఆ ఇద్దరిని హతమార్చాల్సిన అవసరం ఎవరికి ఉంటుందనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇంట్లో విలువైన వస్తువులు తస్కరణకు గురికాకపోవడంతో దీని వెనుక ఆ దంపతుల బంధువుల హస్తం ఏమైనా ఉంటుందేమో అన్న కోణంలో కూడా విచారణ జరుపుతున్నారు. ఏదిఏమైనా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో వృద్ధ దంపతుల హత్యల ఉదంతం కలకలం రేపుతోంది.

## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

సింథటిక్ ఎపర్చర్ రాడార్, అల్ట్రావైలెట్ ఇమేజింగ్ సిస్టమ్ తదితర అత్యాధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలతో శుక్రుడి వాతావరణంపై పరిశోధన జరుపనున్నది. దట్టమైన కార్బన్‌డయాక్సైడ్, సల్ఫ్యూరిక్ ఆమ్లం, క్రియాశీల అగ్నిపర్వతాలను గుర్తించడంతో పాటు గ్రహం భౌగోళిక కార్యకలాపాలను అంచనా వేయడం మిషన్ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి. చంద్రయాన్-3 విజయం తర్వాత.. జపాన్‌తో కలిసి చంద్రయాన్-4 ఇస్రో చేపట్టనున్నది. ఈ ప్రాజెక్టులో చంద్రుడిపై మట్టి, రాతి నమూనాలను సేకరించి తిరిగి భూమిపైకి చేరుకునేలా ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపితే.. 2030 నాటికి మిషన్‌ను నిర్వహించగలుగనున్నట్లు నీలేశ్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించారు. మార్స్ ఆర్బిటర్ మిషన్ (మంగళ్‌యాన్) సాధించిన విజయాల ఆధారంగా ఇస్రో మార్స్ ప్రోగ్రామ్‌ను సైతం విస్తరిస్తున్నది. రాబోయే దశలో రెడ్ ప్లానెట్ చుట్టూ పరిభ్రమించడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నించనున్నట్లు పేర్కొన్నారు. మార్స్ మిషన్‌లో ఓ ఉపగ్రహాన్ని అంగారకుడి కక్ష్యలో ఉంచడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఆ గ్రహంపై మరింత లోతుగా అధ్యయనం చేస్తామన్నారు. అలాగే, గగన్‌యాన్‌లో కీలకమైన మైలురాయిని చేరుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. తొలిసారిగా గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఆస్ట్రోనాట్స్‌ని అంతరిక్షంలోకి తీసుకువెళ్లనున్నది. రాబోయే రెండేళ్లలో మిషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4ని భాగంగా వాతావరణ, సముద్రంపై పరిశోధనలను మెరుగుపరిచేందుకు కొత్త సెన్సార్లతు ఉపగ్రహాలను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4 సిరీస్‌లో భాగంగా ప్రయోగించనున్న కొత్త సెన్సార్లు, ఉపగ్రహాలపై చర్చలు జరుపుతున్నామన్నారు. ఇక తొలిసారిగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికలకు సైతం కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది ఐఎస్ఎస్ కంటే చిన్నగా ఉంటుంది. ఇస్రో స్పేస్ సెంటర్‌లో ఐదు మాడ్యూల్స్ ఉంటాయి. తొలి మాడ్యూల్ 2028లో ప్రారంభించనున్నారు. పూర్తి స్టేషన్ నిర్మాణం 2035 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయండి

మొదటిపేజీ తరువాయి..

విషయంపై సీఎంతో మరోసారి చర్చిస్తామన్నారు.ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యవహారంలో కీలక ట్విస్ట్ చోటుచేసుకుంది. రెండు రోజులుగా ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు చేయాలంటూ దిలావర్పర్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల తీవ్ర ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ నిరసన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు, నాలుగు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తప్పకుండా గుర్తిస్తామని హామీ ఇచ్చారు. మేరకు ఫ్యాక్టరీ పనులు తక్షణమే నిలిపివేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గత ప్రభుత్వం దిలావర్పూర్ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది. అప్పటి నుంచి గ్రామస్తులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ఇటీవల ఫ్యాక్టరీ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేస్తుండటంతో.. మంగళవారం గ్రామస్తులు మరోసారి ఫ్యాక్టరీ రద్దు చేయాలని రోడ్డెక్కారు. దాదాపు 10 గంటలకు పైగా పిల్లా పెద్దా అంతా కలసి అర్ధరాత్రి వరక ధర్నాకు దిగారు. గ్రామస్తులకు నచ్చజెప్పడానికి వచ్చిన ఆర్డీవో కళ్యాణిని బంధించారు. ఎట్టకేలకు ఎస్పీ జోక్యం చేసుకొని ఆర్డీవోను వారి నుంచి విడిపించి, పలువురి అరెస్ట్ చేశారు.బుధవారం మరోసారి గ్రామస్తులు ఆందోళనకు దిగారు. మహిళలు పురుగుల మందు డబ్బాలతో రోడ్డు మీదికి వచ్చి అరెస్ట్ చేసిన వారి తక్షణమే విడుదల చేయాలని పట్టు బట్టారు. ఫాక్టరీని రద్దు చేయాలంటూ ఆందోళనకు చేపట్టారు. ఈ వ్యవహారం స్పందించిన కలెక్టర్ అభిలాష అభినవ్ గ్రామస్తులతో చర్చలు చేపట్టారు. అనంతరం ఫ్యాక్టరీ పనులు తక్షణమే నిలిపి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమస్య ప్రభుత్వానికి నివేదిక పంపించామని, మరోసారి సీఎంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాగా అంతకుముందు థనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు వ్యతిరేకిస్తూ నిర్మల్ జిల్లాలో ఆందోళనలు కొనసాగాయి. గ్రామంలోని ప్రధాన కూడలిలా వద్ద పోలీసు బలగాలు పహారా కాస్తున్నా లెక్క చేయకుండా వందల సంఖ్యలో గ్రామస్థులు ర్యాలీగా రోడ్ల పైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దిలావర్పూర్ మండల కేంద్రం పరిధిలో చేపట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని బుధవారం రెండవ రోజు సైతం జేఏసీ ఆందోళనకు పిలుపునిచ్చారు. దీంతో దిలావర్పూర్ మండల కేంద్రంలో యువకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసేందుకు వెళ్లారు. గ్రామస్తులు, మహిళలు పోలీసు వాహనాలను అడ్డుకున్నారు. గ్రామస్తులకు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎన్ని అక్రమ అరెస్టులు జరిగిన ఆందోళన ఆపేది లేదన్నారు. గుండంపల్లి గ్రామాల మధ్య నెలకొల్పనున్న ఇథనాల్ ఫ్యాక్టరీ మా కొద్దు అని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తూ ఆయా గ్రామాల రైతులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష లు నేటికీ వందరోజులు కావస్తుంది.తమ ప్రాంతంలో పరిశ్రమ వద్ద%శీ%టూ మండల ప్రజలు గత వంద ఇరవై రోజులు గా వివిధ రకాల నిరసనలు, ఆందోళన లు కొనసాగిస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటికి గ్రామస్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయి వరకు కలిసి సమస్యను వివరించారు. ప్రజారోగ్యన్ని దెబ్బతీసే పరిశ్రమను ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఏర్పాటు చేయడం భావ్యం కాదని, వ్యవసాయం పని ఆధారపడి ఉన్న ఈ ప్రాంతంలో రైతులకు జీవనోపాధి లేకుండా ఫ్యాక్టరీ నిర్మించడం సమంజసం కాదని హెచ్చరిస్తున్నారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు ప్రస్తుత పాలకులు , ఎన్నో హామీలు ఇచ్చి నిర్మాణ పనులు నిలిపివేసి, కొద్దిరోజులుగా మళ్లీ తిరిగి ప్రారంభించడం పట్ల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇతనాల్ పరిశ్రమ ఏర్పాటైతే భావితరాలకు ఇబ్బందులు తప్పవని మండలం లోని ప్రతీ రైతు దీక్షలో పాల్గొని 120రోజులుగా నిరసన చేపట్టారు.

## రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు

దండేపల్లి, ప్రజాజ్యోతి: రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని డిఆర్డివో కిషన్ అన్నారు. బుధవారం మండలం లోని ముత్యంపేట, నెల్కి వెంకటాపూర్ గ్రామాలలోని



వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను మంచిర్యాల డిఆర్డివో కిషన్ తనిఖీ చేశారు. వరి దాన్యం కొనుగోలు లో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని త్వరితగట్టిన కొనుగోలు చేయాలని ఐకేపి సిబ్బంది కి సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోస పోవద్దని, ప్రభుత్వం నిర్దేశించిన తేమ శాతం తో దాన్యాన్ని కొనుగోలు కేంద్రలకు తేవాలని అన్నారు. సన్న రకం దాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు రూ. 500బోనస్ పొందాలని రైతులకు సూచించారు.
ఆయన వెంట ఐకేపీ డిపిఎం వేణు, దండేపల్లి ఏపీఎం భూపతి బ్రహ్మం, సిసి శ్రీనివాస్ గౌడ్, డిఆర్డిఓ సీసీ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

దండేపల్లి, ప్రజాజ్యోతి: మండలంని మాదాపూర్ శ్రీకృష్ణ గోశాల వారి అద్వర్యంలో కార్తీక మాసము పురస్కరించుకొని , చిలువేరు శ్రీనివాస్ జ్యోతి,యెలుగురి వేణు కావ్య, గుండంభూమయ్య జయలక్ష్మి, అడ్డగురి వెంకటేశం శశికళ ల



ఆధ్వర్యంలోమాదాపూర్ శ్రీకృష్ణ గోశాలలో శ్రీహనుమాన్ చాలీసా పారాయణము, మహా రుద్రాబిషేకము, సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలును అంగరంగ వైభవంగా వేద పండితులు నటరాజ్ శర్మ, పురోహితులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుస్తకాలు చదవడం వల్ల విషయ పరిజ్ఞానం పెరుగుతుంది

దండేపల్లి,ప్రజాజ్యోతి: పుస్తకాలు చదవడం వల్ల విషయ పరిజ్ఞానం పెరుగుతుందని



మండల విద్యాధికారి దుర్గం చిన్నయ్య అన్నారు. బుధవారం ఎంపీపీ ఎస్ రెబ్బెనపల్లి పాఠశాలలో రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయి మోడల్ లైబ్రరీని ప్రారంభించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రకృతి మొత్తం ఈ లైబ్రరీ గదిలోనే దృశ్యమానమైనట్లు ఉందని, రంగురంగుల బొమ్మలతో కూడిన కథల పుస్తకాలు చదవడం వల్ల పఠనాభివృద్ధి తో పాటుగా, విద్యార్థులలో ఆలోచన శక్తి విషయపరిజ్ఞానం అభివృద్ధి చెందుతాయని ఈ గ్రంథాలయం మండలం మొత్తానికి ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రెబ్బెనపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మంత్రి రాజు, రూమ్ టూ రీడ్ ప్రోగ్రాం ఆఫీసర్లు నితిన్ ఠాకూర్, మధు, మహేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లేదాళ్ళ రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు రమేష్ నర్సయ్య, పిల్లలతల్లిదండ్రులు , మాజీ సర్పంచ్ కందుల అశోక్ పాల్గొన్నారు.

## గూడెంలో భక్తుల సందడి

దండేపల్లి, ప్రజాజ్యోతి :తెలంగాణ అన్నవరంగ ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో బుధవారం ఆదిలాబాద్ జిల్లా తో పాటు పక్కల






జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.గోదావరిలో స్నానాలు ఆచరించి దీపాలను వదిలారు.ఆలయంలో 300మంది దంపతులు వ్రతాలు చేసుకున్నారు.భక్తులు ఆలయం ప్రాంగణంలో అర్చక స్వాములకు దీపాలను దానం చేశారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.రాగి చెట్టు వద్ద 365వత్తులతో దీపాలు వెలిగించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ అన్ని ఏర్పాట్లు చేశారు.

## 29వ తేదీన మంచిర్యాలలో దీక్ష దివాస్..

బెల్లంపల్లి, నవంబర్ 27(ప్రజాజ్యోతి)
మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29వ తేదీన మంచిర్యాల లో చేపట్టే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపునిచ్చారు..



## ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల హైదరాబాద్ ఎన్ హెచ్ ఎం కార్యాలయం ముందు నిరసన

బెల్లంపల్లి, నవంబర్ 27(ప్రజాజ్యోతి):
గ్రామీణ స్థాయిలో పేదలకు వైద్య సౌకర్యాలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్హెచ్ఎంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పనికి తగిన జీతం ఇవ్వకుండా శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మరియు జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. నర్సింహ విమర్శించారు. కోఠిలోని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర కార్యాలయం ఎదుట రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ క్యాడర్ల ఉద్యోగులతో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం. నరసింహ మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుంచి ఎన్ హెచ్ ఎం వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు సుప్రీమ్ కోర్టు తీర్పు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ గైడ్లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సి ఉండగా 10 సంవత్సరాలుగా ఆ విధానాలకు పాతాలోనికి తొక్కేశాన గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం మండిపడ్డారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు వేతనాలు పెంచాలని న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విన్నవించుకున్నారు.జాతీయ ఆరోగ్య మిషన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఉద్యోగులకు హెల్త్ కార్డు ,హెల్త్ ఇన్సూరెన్స్, మహిళా ఉద్యోగులకు 180




రోజుల వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని, 7 నెలల పి.ఆర్.సి బకాయిలు గత ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగుల బాలసుబ్రహ్మణ్యం, సరికొండ సురేష్ గౌడ్, జనగాం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, ఎన్.శ్రీనివాస్, గౌరీ ,చంద్రకళ గౌసుద్దీన్ ,సతీష్ కుమార్, సిద్దు, శంకర్ నాయక్, లక్ష్మి, బాలు, సంతోష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జనహిత అన్నపూర్ణ 295 వ సారి అన్నదాన కార్యక్రమం

### షేక్ మక్బూల్ ఉన్నిసా జ్ఞాపకార్థం అన్నదానం

బెల్లంపల్లి, నవంబర్ 27(ప్రజాజ్యోతి)
జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం బుధవారం రోజున 295 వ సారి బెల్లంపల్లి పట్టణం




కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 295 వ సారి దాత జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత షేక్ మక్బూల్ ఉన్నిసా జ్ఞాపకార్థం



వారి కుటుంబ సభ్యులు సంగీత్ మొబైల్ షో రూమ్, బెల్లంపల్లి యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరంవ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత సలీమ్ అహ్మద్ మరియు కుటుంబ సభ్యులు, సంగీత్ మొబైల్స్ సిబ్బంది, జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

### జూనియర్ సివిల్ జడ్జి అసదుల్లా షరీఫ్

లక్షెట్టిపేట నవంబర్ 27 ప్రజా జ్యోతి




విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో బుధవారం మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిధిగా పాల్గొన్న జడ్జి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు క్రమ శిక్షణను అలవర్చుకుని ప్రణాళిక బద్ధంగా చదవాలని సూచించారు. మంచిగా చదివి ఉన్నత స్థాయిలో ఉంటే ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు సంతోషపడతారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్ ఉపాధ్యక్షుడు గాండ్ల సత్యనారాయణ న్యాయవాదులు రాజేశ్వర్ రావు కారుకూరి సురేందర్ అక్కల శ్రీధర్, జి.పద్మ , రవీందర్ సుమన్ చక్రవర్తి ప్రకాశం శివ శంకర్ గణేష్ కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి

నేరడిగొండ నవంబర్ 27 ( ప్రజా జ్యోతి )
మండలంలోని కేజీబీవి బాలికల విద్యలయాన్ని కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ హాస్టల్స్, స్కూళ్లలో భోజనం





వండడానికి ముందే ప్రతిరోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.నాసిరకం, నాణ్యతలేమి తో కూడిన ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. పిల్లల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని, స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను వాటి కాల పరిమితిని తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రతిరోజు మేను ప్రకారం భోజనం అందిస్తున్నారా? భోజనం నాణ్యతలను పరిశీలిస్తున్నరని ఎస్ ఓ రజితను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించి, నాసిరకమైన బియ్యం ఇతర పదార్థాలు, కూరగాయలు సరిపడా చేసినట్లయితే ప్రత్యేక అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.చిన్న పిర్యాదు వచ్చినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రతిరోజు ఆహార పదార్థాలు నాణ్యతను తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. కాగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో నీటి వసతి మరుగుదొడ్ల వంటి కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ,ఎక్కడైనా అసౌకర్యం ఉన్నట్లయితే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ఎలా ఉంది? ఇంకా ఏమైనా అవసరం ఉన్నాయా? భోజనం ఎలా ఉంది అని విద్యార్థులు అడగగా డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులు కలిసి భోజనం చేశారు.

## జనావాసాల మధ్య టైర్ గ్రూపింగ్ ఫ్యాక్టరీ వల్ల దుర్వాసన ప్రమాదకరం

### ఫ్యాక్టరీని తొలగించాలని మున్సిపల్ చైర్మన్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు

నిర్మల్ టౌన్ నవంబర్ 27,(ప్రజా జ్యోతి)
నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాస్త్రి నగర్ నార్త్ బోయవాడ మంచిర్యాల్ చౌరస్తా ఆనంద్ షాపింగ్ మాల్ వెనుక కాలనీలో జనావాసాల మధ్య గోదాంలు నిర్మించడంతో పందికొక్కులు ఎలుకలు పాములు సమస్యగా మారాయి చిన్నపిల్లలను కలుస్తున్నాయి జనావసల మధ్య టైర్ గ్రూపింగ్ ఫ్యాక్టరీ వల్ల దుర్వాసన ప్రమాదకర , విషవాయువులు దమ్ము దూలి పొగ వస్తుంది . దీంతో స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారు కాలనీలోని మురికి కాలువ రోడ్డు మధ్యలో నుంచి తవ్వడంతో బురద నీరు రోడ్డుపై ప్రవహించి చాల దుర్గంధం వస్తోంది వాహనాల రాకపోకులకు చాల ఇబ్బందిగా మారింది. గుంతల్లో చిన్నపిల్లలు వాహనాలు పడి గాయాల పాలవుతున్నారు ఆనంద్ షాపింగ్ మాల్ నుంచి గొల్లపేట వెళ్లే రోడ్డు వరకు సిసి రోడ్ లేకపోవడంతో చిన్నపాటి వర్షాలకే రోడ్డు బురదమయంగా మారి రాకపోకలు కష్టంగా మారాయి వాహనాలు పాదాచారులు బురదలో ఇబ్బందులు పడుతూ వెళ్లాల్సి వస్తుంది .నరేంద్ర హాస్పిటల్ నుంచి కాలనీకి వచ్చే రోడ్డును కూడా అక్రమార్కులు ఆక్రమించి ఫెన్సింగ్ వేశారు మా కాలనీ లోని సమస్యలు పరిష్కరించేందుకు వెంటనే చొరవ చూపాలని కోరుతున్నాము. జనావాసాల్లోని గోదాంలు టైర్ల గ్రూపింగ్ ఫ్యాక్టరీని తొలగించి కాలనీవాసులకు న్యాయం చేయవలసిందిగా నిర్మల్ కమిషనర్ , చైర్మన్ కు కాలనీవాసులు విన్నవించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గంగారెడ్డి, కిషన్ రావు, ప్రభాకర్ ,రమణారెడ్డి, రామ్ రెడ్డి గారు రాందాస్ , కాలనీవాసులు పాల్గొన్నారు



## ఘనంగా దీక్ష దివస్..

మందమర్రి , నవంబర్ 27(ప్రజాజ్యోతి ) :
మందమర్రి భారత్ రాష్ట్ర సమితి బీఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు బుధవారం స్థానిక టిబిజికెయస్ యూనియన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు జంగిల్ రవేందర్, టీబిజికెఎస్ ఏరియా నాయకుడు మేడిపల్లి సంపత్, నియోజకవర్గ ఇంచార్జి నాయకులు రాజా రమేష్ లు మాట్లాడుతూ 29న దీక్ష దివస్ పురస్కరించుకుని శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరుగుతోందని ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యేలు బిఆర్



యస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్యలు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజవర్గ సీనియర్ నాయకులు బడికల సంపత్, ఓ.రాజశేఖర్, బండారు సూరిబాబు, తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేష్, ఎండి అబ్బాస్, బర్ల సదానందం, పల్లె నర్సింగ్, భూపెల్లి కనకయ్య, కొండలరావు, చేకొండ శంకర్, శివ నాయక్, పుషల ఓదెలు, మొగురం శ్రీనివాస్, సాగర్ బాబు, పోషం, బట్టురాజ్ కుమార్, రామ్ సురేష్, అందె శ్రీకాంత్, బేతిమల్లేష్, చక్రపాణి, కుమార్, తిరుపతి, రమేష్, తొగరి వెంకన్న మొగురం రాకేష్, లింగమూర్తి, సీపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా ట్రాస్మా అధ్యక్షునిగా అబ్దుల్ అజీజ్

రామకృష్ణాపూర్, నవంబర్ 27(ప్రజాజ్యోతి):
జిల్లా ట్రాస్మా జనరల్ బాడీ సమావేశం ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తవక్కల్ విద్యా సంస్థల చైర్మెన్ అబ్దుల్



అజీజ్ ని రెండవసారి మంచిర్యాల జిల్లా ట్రాస్మా అధ్యక్షునిగా ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల మిత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను ముందుండి నెరవేరుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ టీచర్ ఎంఎల్సి గా పోటీ చేస్తున్న మానేరు విద్యాసంస్థల చైర్మన్ ఆనంతరెడ్డి, సేమ్స్ ఒలింపియాడ్ ఇంచార్జి రామచంద్రారెడ్డి, ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రపాణి, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లయ్య పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం

ముధోల్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):
వైద్యులు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని బిజెపి జిల్లా సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ సిరం సుష్మారెడ్డి అన్నారు.భైంసా మండలంలోని దేగాం



గ్రామంలో ఆరాధన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాజారెడ్డి, వైద్యురాలు స్నేహ రెడ్డిలు గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి, పేద ప్రజలకు వైద్య సేవలు అందించిన సందర్భంగా వారిని సన్మానించి మాట్లాడారు. పేదలకు బిపి షుగర్ పరీక్షలతో పాటు, వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించినందుకు గ్రామస్తుల తరపున ఆమె ధన్యవాదాలు తెలిపారు.కొంత సమయాన్ని వైద్యులు ప్రజాసేవకు వెచ్చించడం శుభ పరిణామం అన్నారు. ఆరాధన ఆయుర్వేద చికిత్సాలయం, ఆస్పత్రి ఆధ్వర్యంలో డాక్టర్ రాజారెడ్డి ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. మన ప్రాంతంలో ఆయుర్వేద ఆస్పత్రి ఉండడం, దూర ప్రాంతాల నుండి రోగులు సైతం ఇక్కడికి వస్తున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎస్సై చేతుల మీదుగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కు పంపిణీ

ముధోల్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):
నిర్మల్ జిల్లా తానుర్ మండల కేంద్రానికి చెందిన పల్సి సుధాకర్ కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో పాలసీ కట్టి ఉన్నారు.దురదృష్టవశాత్తు పాలసీ చెల్లించిన 6 నెలల్లో అనారోగ్య రీత్యా మృతి చెందటం జరిగింది.నామినీ అయిన భార్య పల్సి రేఖకు 4,24,500 రూపాయల చెక్కును తానూర్ ఎస్సై రమేష్ చేతుల మీదుగా అందజేయడం



జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బామిని సాగర బాయి రాజన్న, స్థానిక సర్పంచ్ లు, పంచాయతి కార్యదర్శి జలసింగ్,స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్,మరియు స్థానికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీరామ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ సిబ్బంది. ఎ.జి.ఎం.జి.సతీష్ కుమార్, డి.ఎం.ఎ.రాకేష్,బ్రాంచ్ మేనేజర్ కె.రవి, అసిస్టెంట్ మేనేజర్ ఆర్.రాజు,డెవలప్ మెంట్ ఆఫీసర్ లు కుండి పండరి, గార్గోట్ నరేష్, సేల్స్ ఆఫీసర్ లు పాల్గొన్నారు.

# సిసిఐ పత్తి కొనుగోలులో భారీ మోసాలు

* మిల్లర్లు సిసిఐ అధికారుల కుమ్మక్కు
* రైతును తెలువకుండానే రైతులను భారి మోసం చేస్తున్న సిసిఐ అధికారులు
* వాహన బరువును తారుమారు చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్
* వాహన బరువు 15.50ని 16.49గా మార్చి ౯౦ కిలోల దోపిడికి పాల్పడ్డ సిసిఐ అధికారులు
* వాహన బరువు తేడా రావడంతో తిరిగి కాంట పెట్టించిన రైతు
* బయటపడ్డ సిసిఐ అధికారుల దోపిడి
* కేసముద్రం మండలంలోని విజయలక్ష్మి కాటన్ ఇండస్ట్రీ లో జరిగిన రైతుల ఆందోళన ఆలస్యంగా వెలుగులోకి








**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (ప్రజా జ్యోతి):** దేశానికి రైతు వెన్నుముక,రైతులేనిదే రాజ్యం లేదు అనే సామెతలు చెప్పుకోవడానికే పరిమితం అవుతున్నాయి. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను సిసిఐ అధికారులు,మిల్లర్లు దోచుకు తింటున్నారు.వివరాలోకి వెళితే కేసముద్రం మండలంలోని విజయలక్ష్మి కాటన్ ఇండస్ట్రీలో ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన విషయం అందరికి తెలిసిందే.కాని పత్తి మిల్లర్లు,సిసిఐ అధికారులు రైతులకు మోసం చేస్తు దోపిడి పాల్పడుతున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఓ రైతు తాను పండించిన పత్తిని మార్కెట్లో అనుకులంగా ధర లేకపోవడంతో విజయలక్ష్మి కాటన్ ఇండస్ట్రీలో సిసిఐకి 7396 రూపాయలకు దిగుమతి చేశాడు.అంతవరకు బాగానే ఉంది కాని వాహనంలోని సరుకు దిగుమతి అయ్యాక తిరిగి కాంట పెట్టి వాహన బరువును తిసేస్తారు.వాహన బరువు సాధారణంగా 15.50 రావాలి కాని 16.49గా రావడంతో వాహన డ్రైవర్ కి అనుమానం వచ్చి తిరిగి కాంట పెట్టించగ వాహన బరువు 15.50 వచ్చింది.అంటే ఒకే వాహనంలో 90 కిలోల పత్తిని మిల్లర్లు,సిసిఐ అధికారులు దోపిడి పాల్పడ్డారని రైతు గ్రహించి అధికారులను ప్రశ్నించగా పత్తిలో తేమ శాతం ఎక్కువగా ఉండటంతో తరుగు తీశామని పొతన లేని సమాధానం చేబుతున్నారు.రైతుకు తెలియకుండానే రైతు అనుమతి లేకుండానే ఇష్టం వచ్చినట్లు దోపిడి పాల్పడుతున్నారని రైతులు ఆందోళన చేశారు. విజయ లక్ష్మి కాటన్ ఇండస్ట్రీకి సిసిఐకి దిగుమతి అయ్యే వాహనాలు దాదాపుగా 50నుంచి60 ఉంటాయి. వాహనానికి 80కిలోల నుంచి 100కిలోల వరకు దోపిడికి పాల్పడుతున్నారు.అంటే రోజుకు అక్షరాల 40క్వింటాల పత్తి దోచుకంటున్నారు.40 క్వింటాల ఖరీదు 3లక్షల నుంచి 4 లక్షల వరకు ఉంటుంది.ఇంతటీ దోపిడి,అవినీతికి పాల్పడుతున్న మిల్లర్లపై,సిసిఐ అధికారులపై ఉన్నత చర్యలు తీసుకుంటారో వెచ్చి చూద్దాం...

**రైతులను మోసం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి- భూక్యా వీరన్న.రైతు**

నా మీత్రుడు నేను రెండు వాహనాలలో విజయ లక్ష్మి కాటన్ ఇండస్ట్రీకి సిసిఐకి పత్తిని దిగుమతి చేశాం.ఒక వాహనంలో క్వింటా 10కిలోలు,మరోక వాహనంలో 90కిలోలు దోపిడికి పాల్పాడ్డారు.అనుమానం వచ్చి తిరిగి కాంట పెట్టించగా కంప్యూటర్ ఆపరేటర్,సిసిఐ అధికారుల దోపిడి బయటపడింది. అధికారులను ప్రశ్నించగా తేమ శాతం ఎక్కువ ఉండటంతో తరుగు తీశాం అని పోంతన లేని సమాధానం చెబుతున్నారు.తేమ శాతం ఎక్కువ ఉంటే రైతుకు ముందే చెప్పాలి.మార్కెట్లో ధర అనుకులంగా లేదని సిసిఐకి పత్తి అమ్మితే భారి మోసం చేశారు.చదువుకన్న మాకే సిసిఐ అధికారులు ఎంత మోసం చేస్తే,అమాయకపు రైతులను కంప్యూటర్ ఆపరేటర్,సిసిఐ అధికారులు ఎంత మోసం చేస్తున్నారో

## రాయపర్తి ప్యాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి భార్య అంతిమయాత్ర పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, నవంబర్ 27, ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి చెందిన, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాక్స్ రాయపర్తి అధ్యక్షులు కుందూరు రామచంద్రా రెడ్డి సతీమణి కుందూరు వెంకటలక్ష్మి గుండె పోటుతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, వారి అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో బి.అర్.ఏస్ మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన రైతు

**రాయపర్తి, నవంబర్ 27 ,ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం, జగన్నాథపల్లి గ్రామానికి చెందిన ఆవుల రాజు అనే రైతు గత కొద్ది రోజుల క్రితం గ్రామంలో ఐ.కె.పి ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో దాన్యం విక్రయించగా బుధవారం ఉదయం ధాన్యం డబ్బులతో పాటు, వరంగల్ డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం ఇస్తాను అని చెప్పిన బోనస్ డబ్బులు ఖాతాలో జమ కావడం జరిగింది.ఈ సందర్భంగా రైతు రాజు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి నవంబర్ 27 ప్రజా జ్యోతి:** రాయపర్తి మండలం కొండాపురంగ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఎద్దు రమేష్ సమీప బంధువు ఎద్దు నారాయణ బుధవారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, వారి అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ డాటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలి

* నిర్దేశించిన గడువులోగా సర్వే వివరాలను ఆన్లైన్ నమోదు చేయాలి
* సమగ్ర సర్వే నమోదులో వర్ధన్నపేట ప్రథమ స్థానంలో ఉంచాలి
* వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ



**వర్ధన్నపేట నవంబర్ 27 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ ప్రభుత్వం దృఢ సంకల్పంతో యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను ఆన్లైన్లో నమోదు చేయుటకు డాటా ఎంట్రీ ఆపరేటర్లు నిర్దేశించిన గడువులోగా వేగవంతంగా పూర్తి చేయుటకు కృషి చేయాలని వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని డాటా ఎంట్రీ బ్లాకును సందర్శించి నమోదు వివరాలను పరిశీలించారు. ఆపరేటర్లతో మాట్లాడి పలు సందేహాలకు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు డాటా ఎంట్రీ లో ఎలాంటి జాప్యం లేకుండా సమయస్ఫూర్తితో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసి వర్ధన్నపేట మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలుపుటకు కృషి చేయాలన్నారు. ఈ సందర్శనలో ఎంపీడీవో వెంట ఎంపీఈ ఓ ధనలక్ష్మి ఆఫీస్ సూపర్డెంట్ జానకి సీసీ గోలి కొమురయ్య పంచాయతీ కార్యదర్శులు రామారావు, దేవేందర్ ,పృద్వి, రాజు వివిధ విభాగాల కంప్యూటర్ ఆపరేటర్లు సంతోష్, సురేష్, మురళి,జానకి రాములు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వర్ధన్నపేట నవంబర్ 27 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట నియోజకవర్గం, కుమ్మరిగూడెం గ్రామనికి చెందిన నాంపెల్లి శేఖర్ తల్లి నాంపెల్లి యాదమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని బుధవారం వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. ఈ కార్యక్రమంలో వారితో పాటు బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి జడ సతీష్, మహమ్మద్ రఫీబూత్ అధ్యక్షు లు చిర్ర రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ,సర్వ శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలి



**- యూటీఎఫ్ మరిపెడ మండల శాఖ డిమాండ్**

**మరిపెడ,నవంబర్27(ప్రజాజ్యోతి)** కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం (మినిమం టైమ్ స్కేల్) అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మరిపెడ మండల అధ్యక్ష, కార్యదర్శులు లింగానాయక్, ప్రభాకర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కేజీబీవీ మరిపెడలో నల్ల బ్యాడ్జీలు, ప్లే కార్డులు ధరించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లింగా నాయక్ మాట్లాడుతూ ఉద్యోగులకు చాలిచాలని జీతాలతో జీవితాలు గడుపడం రోజు రోజుకు భారమవుతుందని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అందుకుంటున్నాయని, పని భారం ఎక్కువ అవుతున్నా జీతాలు పెరుగటం లేదని ఉపాధ్యాయులు ఉద్యోగులు వాపోతున్నారన్నారు.టిఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త దశలవారీ పోరాటం చేపట్టుతున్నామని, ఏళ్ల తరబడి తక్కువ వేతనంతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని, ఉపాధ్యాయులు శ్రమదోపిడికి గురవుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి కనీస వేతన ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనా చారి, మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యక్షులు నెహ్రు, సభ్యులు గోవర్ధన్, ప్రసాదరావులు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి ఉపాధ్యాయులు ఉప్పలమ్మ, జ్యోతి, శ్రీలత,రమ,భవాని, పద్మ,ఉమాదేవి,కనక లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

* మిద్దెపాక రవీందర్ మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు



**వర్ధన్నపేట నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):** పార్టీలకు సంఘాలకు అతీతంగా మాదిగ జాతిని ఒకే వేదిక మీదకు తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రవీందర్ మాట్లాడుతూ... డిసెంబర్ రెండో తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సంఘం ఏర్పడిన అనతి కాలంలోనే రాష్ట్రంలో తన ఉనికిని చాటుకుంది రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి కృషి చేసింది కీలకమైన అంశాల మీద వివిధ రంగాల్లో పని చేస్తున్న మన మాదిగ జాతి బిడ్డలను కదిలించింది ఒక తాటి మిధికి తెచ్చే ప్రయత్నం చేస్తున్నది. అయితే జాతి ఐక్యత మరింత బలోపేతం కావడానికి మాస్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మనం వేసిన అడుగు మొదటిదే మనం నడవాల్సిన దూరం ఎంతో ఉందన్నారు. కాబట్టి మాదిగ జాతి ఐక్యతను మరింత పెంచుకోవడానికి బలమైన శక్తిగా రూపాంతరం చెందడానికి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి డిసెంబర్ 2న రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు నిర్వహించి సమావేశ చేయాలని భావించామన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ సంఘం నిర్మాణం రాష్ట్ర కమిటీలు జిల్లా కమిటీలు మండల గ్రామ కమిటీల ఏర్పాటు అనేక అంశాలపై చర్చించి ప్రజాక్షేత్రంలో సమస్యల మీద పోరాడటం జాతిని ఐక్యతను చేయటం ప్రధాన ఎజెండాగా తీసుకొని భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేయనున్నామని ఆయన అన్నారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐ ఆర్ టి ఎస్ అధికారి అప్పికట్ల భరత్ భూషణ్ , రిటైర్డ్ ప్రొఫెసర్ పోలె పొంగు ముత్తయ్య, బంద్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి, హైకోర్టు ఎక్స్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముత్యాలమురళీధర్, ఓఎన్జిసి రిటైర్డ్ జి జి ఎం ఇమ్మడి విజయ్ పాల్, తదితరులు హాజరవుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కావున రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి జాతి ఐక్యం కోరుకునే ప్రతి ఒక్కరూ హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాస్ రాష్ట్ర నాయకులు జన్ను రాములు, మారపల్లి ఎల్లయ్య, మరిపట్ల మస్తాన్, మరిపట్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు,పాలేరు వాగు లను కబ్జా కోరుల నుండి కాపాడుకుందాం



- ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోవాలి
- ప్రకృతి వైపరిత్యాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త వహించాలి
- జాదవ్ రమేష్ నాయక్ లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త

**మరిపెడ,నవంబర్27(ప్రజాజ్యోతి)** ఆలేరు,పాలేరు వాగు లను కబ్జా కోరుల నుండి కాపాడుకుందాం ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోవాలి ప్రకృతి వైపరిత్యాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ఒక ప్రకటన లో తెలియచేసారు.డోర్నకల్ నియోజకవర్గం లోని వివిధ మండలాల నుండి ఆకేరు వాగు అలాగే పాలేరు వాగు ప్రవహిస్తూ ప్రతి సంవత్సరం డోర్నకల్ నియోజక వర్గానికి దుఃఖః దాయనిగా తయారవడం మనము గత రెండు సంవత్సరాల నుండి చూస్తూనే ఉన్నాం. కిందటి ఏడాది పురుషోత్తమాయగూడెం దగ్గర వాగు ఉధృతంగా ప్రవహించి అక్కడే ఉన్న గంగా గుడి యొక్క శిఖరం పైనుంచి ప్రవహించడం జరిగింది అని అలాగే బ్రిడ్జి దగ్గర ఉన్న శిలాఫలకం పై నుండి ప్రవహచడం జరిగింది అలాగే ఉగ్గంపల్లి శివారులో ఉన్న గంగమ్మ గుడి ప్రాంగణం ధ్వంసం అవ్వడం జరిగినది అలాగే పాలేరు వాగు పైన ఉన్న బ్రిడ్జిలు,వంతెనలు కొట్టుకు కోవడం వివిధ ప్రదేశాల్లో సృష్టించిన బీభత్సం మన కళ్ళ ముందు నుండి చెరిగిపోక ముందే ఈ ఏడాది వరదలు ఉధృతంగా ప్రవహించడం అందులో ఒక వ్యవసాయ శాస్త్రవేత్త అమాయక గిరిజన బిడ్డ మరిపెడ మండలం పురుషోత్తమయ గూడెం వద్ద వరదల్లో కొట్టుకొని వారి తండ్రి తో సహా జల సమాధి అవ్వడం జరిగినది ఇంత జరుగుతున్న కూడా డోర్నకల్ నియోజకవర్గంలో ప్రవహిస్తున్న ఈ రెండు వాగులకు ఇరువైపులా రైతులు వాగులు కబ్జా చేస్తున్న విషయం ప్రభుత్వాధికారులకు తెలిసినా కూడా వివిధ మండలాలకు సంబంధించిన రెవెన్యూ అధికారులు కానీ వారి పైన ఉన్న పై అధికారులు కానీ దీనిపైన ఎలాంటి సూచనలు ఎలాంటి దిశ నిర్దేశం ఇవ్వకపోవడం శోచనీయం. అని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ప్రవహిస్తున్న ఈ రెండు వాగుల యొక్క అంచుల వెంబడి జెసిబి లు పెట్టి చదును చేసి వ్యవసాయ భూమిగా వాగులను మార్చుకుంటున్న విషయం నిన్న తానంచర్ల శివారు ఉన్న వాగు దగ్గర కనబడినది అని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త యాదవ్ రమేష్ నాయక్ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఆపద వచ్చినప్పుడు దానిని ఎదుర్కోవడం కాకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఏరు యొక్క సరిహద్దులను నిశ్చయించి ప్రతి మండలంలో అక్కడ హద్దులు దాటి వచ్చే రైతుల మీద చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేసారు.త్వరిత గతిన కబ్జా కు గురి అవుతున్న అకేరు,పాలేరు వగులను కాపాడాలని జిల్లా యంత్రాంగం కి విన్న విస్తున్నాము అని అలాగే తానం చర్ల వద్ద కోటియ తండా, వాల్యా తండా, అజ్మీరా తండా లకు వెళ్ళడానికి తానం చర్ల నుండి వేయలసిన వంతెన పనులు త్వరిత గతిన మొదలు పెట్టాలి అని ప్రజల తరుపున లంబాడీల ఐక్య వేదిక తరుపున కోరుతున్నాము అని జాదవ్ రమేష్ నాయక్ తెలిపారు.



## సర్వే సమాచార నమోదు పక్కాగ జరగాలి

* బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే
* సర్వే డేటా నమోదు తీరు పరిశీలన


**వరంగల్ సిటీ, నవంబర్ 27(ప్రజాజ్యోతి):** పక్కాగా సర్వే సమాచార నమోదు జరగాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మెప్మా సమావేశ మందిరంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా నమోదు తీరును కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తమ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్వే సమాచారంలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జరగడానికి ఎన్యుమరేటర్లు, ఆపరేటర్లు కలిసి సంయుక్తంగా నిర్వహిస్తారని ఈ మొత్తం అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్ లు, పన్నుల అధికారితో పాటు సూపర్ వైజర్ లు పర్యవేక్షిస్తారని అన్నారు. ఒక్కో దరఖాస్తు డేటా నమోదు చేయడానికి కనీసం 10 నిమిషాల సమయం పడుతుందని నెట్ వర్క్ సమస్యలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తొలి రెండు రోజులు డేటా నమోదు మందకొడిగా కొనసాగినా తరువాత పుంజుకుంటుందని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. నగర పరిధిలో డేటా నమోదుకు బల్దియా ప్రధాన కార్యాలయం తో పాటు వివిధ ప్రైవేటు కళాశాలల్లో కుడా డేటా నమోదు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఆర్వో షహజాది బేగం, టీఎంసీ రమేష్, ఐటీ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సైన్స్ ఫేర్

**నర్సంపేట/ప్రజాజ్యోతి** నర్సంపేట మండలంలోని శివాని గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వరంగల్ జిల్లా వ్యాప్తంగా 13 మండలాల్లో ఉన్న పాఠశాలలు ఇందులో పాల్గొన్నారు. శాస్త్రపరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సాహించేలా చేపడుతున్న ఈ కార్యక్రమం పట్ల సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**ఆకట్టుకున్న ఐఆర్ బేస్డ్ ట్రాఫిక్ డెన్సిటీ సిగ్నల్ అడ్జస్ట్మెంట్...**

మనం నిత్యం ఎదుర్కొనే సమస్యల్లో ట్రాఫిక్ ఒకటి. పనుల నిమిత్తం బయటికి వెళ్లే జనాభా ఎక్కువ అవుతుండటంతో రోడ్ల పై విపరీతమైన రద్దీ ఏర్పడి ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోంది. ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు లాంటి సిటీల్లో ఈ సమస్య నానాటికి పెరుగుతుండటం చూస్తుంటాం. ఈ సమస్యకు చెక్ పెట్టేలా బొల్లికుంట ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు కృష్ణ గైడెన్స్ తో విద్యార్థిని నైసిక ప్రాజెక్ట్ ని వివరించారు. ట్రాఫిక్ డెన్సిటీని బట్టి ఎక్కువ ట్రాఫిక్ ఉంటే ఎక్కువ టైం ఉపయోగించడం, తక్కువ ట్రాఫిక్ ఉంటే తక్కువ టైం ఉపయోగించే విధంగా ప్రాజెక్ట్ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇప్పుడున్న విధానంలో ఎక్కువ ట్రాఫిక్ ఉన్నా అదే టైము, తక్కువ ట్రాఫిక్ ఉన్నా అదే టైం ఉంటున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు వల్ల తక్కువ ట్రాఫిక్కు ఉన్నప్పుడు తక్కువ టైం ఇవ్వడం, ఎక్కువ ట్రాఫిక్ ఉన్నప్పుడు ఎక్కువ టైం ఇవ్వడం వల్ల టైం ఆదా అవుతుందని తెలిపారు. ట్రాఫిక్ డెన్సిటీని తగ్గించడం వల్ల ప్రయాణీకులకు ఉపయోగకరంగా ఉండటమే కాకుండా ట్రాఫిక్ సిబ్బందికి సైతం సులభతరంగా ఉంటుందన్నారు. రవాణా వ్యవస్థ, వ్యవసాయం, ఆరోగ్యం, పరిశుభ్రత వంటి అవసరాలను సులభతరంగా తీర్చుకొనేందుకు పరిశోధనలు ఉపయోగపడతాయని ప్రాజెక్ట్ గైడ్ టీచర్ సీహెచ్ కృష్ణ వివరించారు.



# మూడు రోజులపాటు పండగలా రైతు సదస్సు

- 29, 30న మహబూబ్ నగర్ సదస్సుకు రైతుల తరలింపు
- 150 స్టాళ్లతో వర్క్ షాప్, ఎగ్జిబిషన్
- హాజరుకానున్న వివిధ ప్రాంతాలలోని రైతులు, శాస్త్రవేత్తలు
- 212484 మంది రైతులకు 1767. 98 కోట్ల రుణమాఫీ
- 292103 రైతులకు సంబంధించి 101.35 కోట్ల ప్రీమియం చెల్లింపు
- సన్నధాన్యానికి అదనంగా 4 కోట్ల చెల్లింపు
- వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: ప్రజా పాలన సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లాలో మూడు రోజులపాటు రైతు సదస్సు ను నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈనెల 28, 29, 30 తేదీలలో కార్యక్రమాన్ని రైతుల పండగలా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొత్తం 150 స్టాల్ లతో ఎగ్జిబిషన్, వర్క్ షాప్ లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వర్క్ షాప్ కు దేశంలోని వివిధ ప్రాంతాల కు చెందిన శాస్త్రవేత్తలు, రైతులు హాజరవుతున్నారని, ఎగ్జిబిషన్ లో అధునాతన టెక్నాలజీ, వివిధ రకాల విత్తన కంపెనీలు అందుబాటులో ఉంటాయని రైతులు అధునాతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని కోరారు. అవసరమైతే అక్కడికి వచ్చే శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా మాట్లాడవచ్చని పేర్కొన్నారు. 29వ తేదీన మహబూబ్నగర్ జిల్లాకు సమీపంలో ఉన్న మండలాల నుండి 13 మండలాలకు సంబంధించిన 900 మంది రైతులను సదస్సుకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 30వ తేదీన నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులను ఆర్టీసీ బస్సులలో వ్యవసాయ అధికారి, విస్తరణాధికారి ఆధ్వర్యంలో సదస్సుకు తరలిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం



గడచిన ఏడాది కాలంలో 212484 మంది రైతులకు సంబంధించి 1767. 98 కోట్ల రూపాయల రుణమాఫీని 3 విడతలుగా చేయడం జరిగిందని వివరించారు. అదేవిధంగా రైతుబీమాకు సంబంధించి 292103 రైతులకు సంబంధించి 101.35 కోట్ల ప్రీమియంను చెల్లించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాలో అత్యధికంగా వరి సాగు జరుగుతుందని పేర్కొన్నారు. వానాకాలంలో సుమారు 12 లక్షలకు పైగా, యాసంగిలో ఐదు నుండి ఆరు లక్షల ఎకరాలలో సాగు జరుగుతుందని పేర్కొన్నారు. గత వానకాలానికి సంబంధించి జిల్లాకు 5.12 లక్షల వరికి 12 లక్షల మెట్రిక్ టన్నుల విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు జిల్లాలో సజావుగా జరుగుతుందని వివరించారు. నేటికి 8 టన్నుల సన్న ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. 18 కోట్ల రూపాయలకు అదనంగా నాలుగు కోట్ల బోనస్ ను రైతులకు చెల్లించడం జరిగిందని తెలిపారు. సంక్షేమ శాఖలకు సన్నబియ్యాన్ని అందివాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. రైతు సదస్సుకు రైతులు హాజరై అదునాతన పద్ధతులను తెలుసుకోవాలని పేర్కొన్నారు.

## లాస్ట్ గ్రేడ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- మున్సిపల్ శాఖ అధికారుల నిర్లక్ష్యం పట్ల అసహనం
- ఉద్యోగుల వివరాలు వెంటనే పంపించాలని కమిషనర్ కు ఆదేశం

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: నల్లగొండ మున్సిపాలిటీలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న లాస్ట్ గ్రేడ్ ఉద్యోగుల సమస్యను పరిష్కరించేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని కలెక్టర్ ఇలా త్రిపాఠి హామీ ఇచ్చారు. నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి మున్సిపల్ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లాస్ట్ గ్రేడ్ ఉద్యోగులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు.



ఎన్నో సంవత్సరాలుగా ఎన్ఎంఆర్ గా పనిచేస్తున్న తమ సర్వీసులను రెగ్యులర్ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన మాదిరిగానే 010 నుండి జీతాలు చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు అందే అన్ని సదుపాయాలను కల్పించాలని 1998లో కోర్టు తీర్పు ఇచ్చిందని ఉద్యోగులు కలెక్టర్ కు తెలిపారు. అయితే అటెండెన్స్ రిజిస్టర్లు దొరకలేదన్న సాకుతో అధికారులు తమ సర్వీస్ ను రెగ్యులర్ చేయడం లేదని వారు వాపోయారు. 010 పద్దు నుండి జీతాలు అందడం లేదని, మున్సిపల్ నిధుల నుండి జీతాలు చెల్లిస్తూ ఉండడంతో నెల నెల జీతాలు రాక కుటుంబాలను సాధ లేక ఇబ్బందులు పడుతున్నామని వారు కలెక్టర్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ మున్సిపాలిటీలో 9 మంది లాస్ట్ గ్రేడ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాటికి వివరించారు. లాస్ట్ గ్రేడ్ ఉద్యోగుల సమస్యలు విన్న కలెక్టర్ లాస్ట్ గ్రేడ్ ఉద్యోగుల వివరాలను వెంటనే తనకు సమర్పించాలని కమిషనర్ మూసాబ్ హమాద్ ను దేశించారు.

## మత్స్యకారుల అభివృద్ధి కొరకు చేప పిల్లల పంపిణీ

### -ఫిష్ డెవలప్మెంట్ ఆఫీసర్ సుమలత.

మునగాల నవంబర్ 27 (ప్రజా జ్యోతి): మునగాల మండలం తాడువాయి సొసైటీ పరిధిలోని ముద్దుల చెరువు ఎర్ర





చెరువులో మత్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి అందించే చేప పిల్లలను మునగాల ఇంచార్జ్ డెవలప్మెంట్ ఆఫీసర్ సుమలత సొసైటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి వారి జీవనోపాధి పెంచడానికి అన్ని విధాలుగా చేదోడు వాదులుగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తాడువాయి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యులు కోల ఉపేందర్ రావు, సొసైటీ సభ్యులు బిట్టు లింగయ్య, మందుల వెంకటేశ్వర్లు, కత్తి శీను, పాపయ్య ,ములుగురి సైదులు, ముంజల వీరయ్య, బిట్టు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కుమారుడి జన్మదిన వేడుకలు

తుంగతుర్తి, నవంబర్ 27, (ప్రజా జ్యోతి): తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కుమారుడు సూర్య కిరణ్ జన్మదిన వేడుకలను బుధవారం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పెట్ల శంకర్, నాయకులు రుద్ర రామచంద్రు, మండల మహిళా అధ్యక్షురాలు పులి సత్తెమ్మ, బొంకూరి నాగయ్య, మంగళపల్లి నాగరాజు, పెద్ద బోయిన అజయ్, పోలెపాక అంజయ్య, ఆకారపు సైదులు, జిలాని, చీకటి యాకయ్య, పాష, కృష్ణ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు..

నాంపల్లి, నవంబర్,27(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,పాలాభిషేకం చేశారు.



ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సుధాకర్ మహారాజ్ మాట్లాడుతూ నవంబర్ 26,2024 నాటికి భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలకు భారత రాజ్యాంగాన్ని పరిచయం చేయట్లేదని, ప్రభుత్వాలు ప్రతి ఇంటికి భారత రాజ్యాంగ పుస్తకాన్ని అందించాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత 90% ఎస్సీ, ఎస్టీ ,బీసీల విముక్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కో కన్వీనర్ గిరి మహారాజ్, మండల అధ్యక్షులు సుధాకర్ మహారాజ్, మండల ఉపాధ్యక్షులు చిరంజీవి మహారాజ్, రావణ్ మహారాజ్, ప్రధాన కార్యదర్శిలు సురేష్, నరేందర్ ,మండల నాయకులు శ్రీనివాస్,సందీప్, శ్రీను, మహేష్, రాజు ,బిట్టు మహారాజులు పాల్గొన్నారు.

## దీక్ష దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, నవంబర్ 27, (ప్రజా జ్యోతి): ఈ నెల 29 న సూర్యాపేట జిల్లా కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ



ఆధ్వర్యంలో నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు తరలి తరలివచ్చి జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పిలుపు నిచ్చారు. ఈ మేరకు బుధవారం తుంగమూర్తి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేసిన పోరాటం అజరామరమైనదని అన్నారు. ఆనాటి సమైక్య పాలకుల ద్వంద నీతికి తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకోక పోవడం వెనుకబాటుకు గురైన పరిస్థితులను చూసిన కెసిఆర్ అహింస పద్ధతి లో చేస్తున్న పోరాటం లో భాగంగా 2009నవంబర్ 29 న ప్రాణ త్యాగానికి సిద్ధమై ఆమరణ నిరాహారా దీక్షప్రాంభించారన్నారు. కెసిఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని నినదించిన రోజే మన తెలంగాణ దీక్షా దివాస్ కార్యక్రమం అని అన్నారు. కెసిఆర్ త్యాగం, పట్టుదల వారు చేసిన కృషి భవిష్యత్ తరాలకు తెలియ చేసేవిధంగా సూర్యాపేట జిల్లా కేంద్రం లో నిర్వహిస్తున్న దీక్షా దివాస్ కార్యక్రమం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,మండల నాయకులు గుండగానీ దుర్గయ్య,గుడిపాటి వీరయ్య,మల్యాల రాములు,మాజీ సర్పంచ్ లు లకావత్ యాకు నాయక్,గుగులోత్ విరోజీ నాయక్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, గోపగాని వెంకన్న, గాజుల సోమయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మైనారిటీ విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణి

భువనగిరి,నవంబర్ 27(ప్రజాజ్యోతి) రోటరీ క్లబ్ భువనగిరి అధ్యక్షులు,హనీఫ్ మెమన్ ఆధ్వర్యంలో,భువనగిరి పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లొ చదువుకునే 8,9,10,వ,తరగతి విద్యార్థినులకు సైకిళ్ల పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు హనీఫ్ మెమన్, మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుండి రోటరీ క్లబ్ ద్వారా,ప్రభుత్వ పాఠశాల లొ చదువుకునే నిరుపేద విద్యార్థులకు



ఉచితంగా,సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ పేద విద్యార్థులు దూర ప్రాంతాల నుండి పాఠశాల కు వస్తున్న క్రమం లొ అనేక ఇబ్బందులకు,గురవు తున్నారని రోటరీ,క్లబ్ అధ్యక్షులుహనీఫ్ కి తెలిపిన వెంటనే స్పందించి, మానవతా,దృక్పధం తో విద్యార్థినులకు సైకిళ్లు అందజేయడం జరిగిందని వారికి ప్రత్యేక, ధన్యవాద ములు తెలిపారు. అదే విధంగా పాఠశాల,ప్రధాన, ఉపాధ్యాయులు రవి కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థినులకు వేల రూ, విలువ చేసే సైకిళ్లు అందజేయడం నిజంగా సంతోషకరమైన విషయమని అన్నారు. అదే విధంగా రోటరీ క్లబ్ చేసే సేవ కార్యక్రమాలు పేద ప్రజలకు విద్యార్థులకు ఎంతగానోఉపయోగపడతాయని అన్నారు. ఇటువంటి సేవ కార్యక్రమాలు మున్ముందు ఇంకా చేయాలనీ



ఆకాంక్షించారు. అలాగే ఉపాధ్యాయులు ఏజాస్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారు నిరు పేద విద్యార్థులకు అందించే ఉచిత సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లొ రొటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు కేపాల్ డా,ఎంపల్లి బుచ్చిరెడ్డి కోశాధికారి,గుమ్మల మల్లేష్ క్లబ్ డైరెక్టర్ బద్దం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పై ఆరబోస్తున్న వరి ధాన్యం కుప్పలు ..

### ధాన్యం కుప్పలు వెంట అంచులకు కర్రలు,రాళ్లు వేస్తున్న రైతులు
### -రోడ్లు వెంట కర్రలు,రాళ్లు వేయడంతో వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు
### -పట్టించుకోని ఆర్,బి అధికారులు

నిడమానూరు,నవంబర్ 27(ప్రజాజ్యోతి): రైతులు రోడ్లపై ధాన్యం కుప్పలు ఆరబోస్తుండటంతో ప్రమాదా లకు దారి తీస్తుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ రైతులు అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు .నాగార్జున సాగర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దవూర,నిడమనూరు ,తిరుమలగిరి (సాగర్),హలియ,త్రిపురారం మండలాల్లోని నకిరేకల్ - నాగార్జునసాగర్,కోదాడ-జడ్చర్ల హైవే రోడ్లపై పలుచోట్ల రైతులు ధాన్యం కుప్పలు ఆరబోస్తుండటంతో రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయని రోడ్లపై ధాన్యం కుప్పలు ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతున్నాయని పలువురు ప్రయాణి కులు, వాహనదారులు ఆరోపించారు. రైతులు తాము పండించిన ధాన్యం రహదారి సర్వీస్ రోడ్డుకు ఇరువైపుల ఆరబోయడం వల్లన, ఆ దారిలో ఎదురెదురుగా ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ప్రతి రోజు రాత్రి పూట ఆ దారి వెంట అజాగ్రత్తగా ప్రయాణిస్తే ప్రమాదాలు తప్పవని వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అని తెలిపారు. రైతులు ఇష్టానుసారంగా రోడ్ల పై ధాన్యం కుప్పలు రోజుల తరబడి ఆరబోస్తుండటంతో ప్రమాదాలకు మరింత ఊతమిస్తోందన్నారు. రైతులు రోజంతా ఆరబోసిన ధాన్యం సాయంత్రం కాగానే ఎక్కడిక్కడే కుప్పలుగా చేసి మరుసటి రోజు ఉదయాన్నే మళ్లీ ఆరోబోస్తున్నారని రాత్రంతా ధాన్యం కుప్పలు అక్కడే ఉంచడంతో చీకట్లో కుప్పలతో పాటు వాటి అంచులకు, కర్రలు, రాళ్లు పేర్చడంతో అవి వాహనదారులకు కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారీన పడుతున్నారు .ధాన్యం కుప్పల కారణంగా ప్రమాదాలు జరిగితే సంబంధిత రైతులపై కేసులు నమోదు చేస్తామని ఆర్%డ%బి అధికారులు సూచించారు.రోడ్డు ప్రమాదాలకు ఎన్నో ప్రాణాలు కోల్పోపోతుంటే ఆ నష్టం పూడ్చలేనిదని రైతులు గుర్తించాలన్నారు. కావున రైతులు ఆలోచించి ధాన్యం కుప్పలను రహదారులపై పోయకుండా ధాన్యం ఆరబెట్టేందుకు కల్లాలను ఉపయోగించుకోవాలి అని రైతులకు సూచించారు.






## పల చెరువులో చికెన్ వ్యర్ధాలు కలపటం అరికట్టాలంటూ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు

మిర్యాలగూడ, నవంబర్ 27,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని రుద్రారం చెరువులో చికెన్ వ్యర్ధాలను కలుపుతూ నీటిని కలుషితం చేస్తున్నారంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు మూడవత్ జగన్ బుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్






కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపలు త్వరగా పెరగాలంటూ వ్యాపారస్తులు చెరువులో మిర్యాలగూడ పట్టణం లోని పలు దుకాణాల నుండి సేకరించిన చికెన్ వ్యర్ధాలను చెరువు నీటిలో కలుపుతున్నారన్నారు. ఇలాంటి వ్యర్థాలతో పెరిగిన చేపల వలన ప్రజలకు అనారోగ్యాలు వస్తాయని, ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. చెరువు నీటిలో విచ్చలవిడిగా వ్యర్ధాలు కలపడం వలన విపరీతమైన దుర్గంధం వెదజల్లుతూ చెరువు నీరు కలుషితం అవుతుందన్నారు ఆ నీటిని తాగి పశువులు అనారోగ్యం పాలవుతున్నాయని, భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ఈ వ్యవహారంపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపి చెరువు నీటిలో వ్యర్ధాలు కలపటం అరికట్టాలని, బాధ్యులపై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్య నాయక్, ఖురాన్, తరుణ్, పవన్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి

తిరుమలగిరి (సాగర్), నవంబర్ 27, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు బుధవారం మండలంలోని



తిమ్మాయిపాలెం గ్రామానికి చెందిన లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం ఫండ్ ఒక వరమని అన్నారు. మూడవత్ రామారావు ఇటీవల అనారోగ్యానికి గురి కావడం తో ఆయనకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 60 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, యూత్ మండల అధ్యక్షులు అనుముల అంజి, మండల కాంగ్రెస్ నాయకులు శౌరి నాయక్, భీలు నాయక్, నాగేందర్ నాయక్, బిచ్యాలు నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నూతన కమిటీ ఎన్నిక

### నూతన కమిటీని ఎన్నుకున్న పంచాయతీ కార్యదర్శులు

ఆలేరు, నవంబరు 27 (ప్రజాజ్యోతి): గతంలో ఎన్నుకున్న కమిటీని రద్దు చేస్తూ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆలేరు మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కమిటీ తెలిపింది. నూతన కమిటీ కార్యవర్గాన్ని ప్రకటిస్తూ ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. గతంలో కార్యదర్శుల అధ్యక్షుడిగా ఉన్న చింతకింది రామకృష్ణ అంత తొలగిస్తూ నూతన కమిటీ ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా కేతావత్ సర్వర్ నాయక్, ఉపాధ్యక్షుడిగా మామిడిగల్ల ఇందిరా, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి కనకరాజు ఎన్నికయ్యారు.



## సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చెయ్యాలి ఎంపీడీఓ

**రెంజల్, నవంబర్ 27(ప్రజాజ్యోతి ):** ప్రజల సామాజిక, ఆర్థిక, వి ద్య, ఉపాధి, రాజకీయ, కుల స్థితిగతులను విశ్లేషించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే సం దర్భంగా సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ వెంకటేష్ జాదవ్ సూచిం చారు. రెంజల్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో బుదువారం సందర్శించి, ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరే టర్లు ఆన్లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఒక్కో దరఖాస్తు వివరాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేసేందుకు ఎంత సమయం పడుతోందని ప్రశ్నించగా, సుమారు 15 నిమిషాల వ్యవధి అవుతోందని ఆపరేటర్లు తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్వైజర్ల లింక్ ను జతపరుస్తూ, వివరా లను ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని అన్నారు. నిబంధనలను పక్కా గా పాటిస్తూ, అన్ని వివరాలను ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూపరడెంట్ శ్రీనివాస్ హితవు పలికారు. ఆన్లైన్లో వివరాలు నమోదు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, సాంకేతికపరమైన సమస్యలు ఏవైనా ఉత్ప న్నం అయితే, వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్ర మం లో డిఎల్పివో మధుకర్ ఆర్ఐ రవి కుమార్, పంచాయతీ కార్యద ర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్బి సీఐ 2 | 8712686109 |
| ఎస్బి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఎస్ | 8712686112 |
| ఎమ్టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్బి కంట్రోల్ అండ్డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

## ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, నవంబర్ 27 :** సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులకు అందించే భోజనం కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా నిర్దేశిత మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని, అంగన్వాడి సెంటర్ ను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. స్టోర్ రూమ్ లో నిల్వ చేసిన పదార్థాలను పరిశీలించారు. భోజనం తయారీ కోసం నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగించాలని, కాలం చెల్లిన, నాసిరకం పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదని హితవు పలికారు. వంటలు తయారు చేసే సమయంలో శుభ్రత పాటించాలని, ప్రతీ వంటకంపై మూతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. భోజనం వండేందుకు వినియోగిస్తున్న ప్రతి ఆహార పదార్థాన్నీ అనునిత్యం విధిగా పరిశీలించాలని అన్నారు. స్థానికంగా ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేయించిన నీచ చరిత్ర టిఆర్ఎస్ ది

*డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి




**ప్రజాజ్యోతి,నిజామాబాద్ బ్యూరో:** గడిచిన 10 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ కార్యకర్తలపై,తమ వద్దకు సమస్యల గురించి వచ్చిన ప్రజలపై దాడులు చేయించిన ఘనత ప్రశాంత్ రెడ్డిది అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ కార్యకర్తల పైన దాడులు చేయిస్తుందని టీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని కానీ కాంగ్రెస్ పార్టీ గాంధీయ వాదంతో ముందుకు వెళ్లే పార్టీ అని కార్యకర్తల గురించి ఆలోచించే పార్టీ అని ఏ రోజు కూడా టిఆర్ఎస్ కార్యకర్తల పై దాడులకు గాని వాగ్వాదాలకు గాని వెళ్లలేదని అక్రమ కేసులు పెట్టలేదని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆర్మూర్ జీవన్ రెడ్డి గాని,బాల్కొండ ప్రశాంత్ రెడ్డి గాని,నిజామాబాద్ రూరల్ బాజిరెడ్డి గోవర్ధన్ గాని ఎన్ని రకాలుగా ఎంతమందిపై అక్రమ కేసులు పెట్టారో,ఎంతమంది కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేయించారు మా వద్ద జాబితా ఉందని ,అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క టీఆర్ఎస్ కార్యకర్తపై అక్రమ కేసులు గాని దాడులు జరగలేదని వీటిపైన ఎప్పుడు నిర్ణయించిన బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ చేశారు. ఆర్మూర్ లో ఒక సర్పంచ్ ను తప్పుడు ఆరోపణలతో జైలుకు పంపిన నీచ చరిత్ర జీవన్ రెడ్డిది అని, అదేవిధంగా ప్రశాంత్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గం మానాల గ్రామంలో దసరా పండుగ రోజున యువకులు తోపులాటలు చేసుకుంటే దానిని రాజకీయం చేసి ఎస్సీ, ఎస్టీ, కేసు పెట్టించిన నీచ చరిత్ర నీది అని,నీవు పాలెం గ్రామానికి వెళ్ళినప్పుడు ఒక రైతు మా గ్రామానికి పని కావాలి అని మీ దగ్గరికి వస్తే మీ దగ్గర ఉన్న అనుచరులతో అతని పై కేసులు పెట్టించి జైల్లో పెట్టి నీ వాళ్లతో కొట్టించిన చరిత్ర ప్రశాంత్ రెడ్డి నీది అని,ముప్కల్ గ్రామంలో తండ్రి కొడుకుల పై గంజాయి కేసు పెట్టించిన ఘనత ప్రశాంత్ రెడ్డి అని,బాల్కొండ గ్రామంలో ప్రశాంత్ రెడ్డి ఇఫ్తార్ విందుకు వస్తున్న సందర్భంలో తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన మైనారిటీ సోదరులపై అక్రమ కేసులు పెట్టించాడని,10 సంవత్సరాలు రౌడీయిజం దౌర్జన్యాలు చేసిన ప్రశాంత్ రెడ్డి అక్రమ కేసులు వేధింపుల గురించి మాట్లాడడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉంది అని మానాల మోహన్ రెడ్డి దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజా పాలన నడుస్తుందని కానీ టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాక్షస పాలన నడిచిందని, ఎమ్మెల్యే తప్ప ఏ వ్యక్తి కూడా అధికారుల దగ్గరికి వెళ్లడానికి భయపడే వాడిని కానీ ప్రస్తుతం ఎవరైనా సరే అధికారుల దగ్గరికి వెళ్లి పని చేయించుకుంటున్నారని,గతంలో కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించి తమ పార్టీలోకి లాక్కున్న వ్యక్తులు ప్రశాంత్ రెడ్డి అని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న దీక్ష దివాస్ అనేది ఒక దొంగ దీక్ష అని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రావడానికి ముఖ్య కారణం ఎంతో మంది యువకులు ప్రాణాలు అర్పించడం అని సోనియా గాంధీ తెలంగాణ ప్రజల కష్టాలను చూసి ప్రజల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కానీ కేసీఆర్ చేసిన దొంగ దీక్ష వల్ల కాదు అని,కేసిఆర్ దీక్ష సమయంలో ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఏమేమి తిన్నాడో ప్రజలందరికీ తెలుసు అని,టిఆర్ఎస్ నాయకులు చేస్తున్నది దీక్ష దివాస్ కాదని దొంగ దీక్ష దివాస్ అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి ,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్,జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు వేణు రాజ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్,మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్ ,జిల్లా ఫిషర్ మన్ చైర్మన్ శ్రీనివాస్,నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు సుభాష్ జాదవ్ ,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నర్సింగ్ రావు,సాయికుమార్ పాల్గొన్నారు.

## గోసంగిలపై దుష్ప్రచారాలు మానుకోవాలి



**ప్రజాజ్యోతి,నిజామాబాద్ బ్యూరో :** గోసంగిలపై చేస్తున్న దుష్ప్రచారాలను మానుకోవాలని జిల్లా గోసంగి కులస్తులు డిమాండ్ చేశారు. బుదవారం జిల్లా గోసంగి కులస్తుల ఆధ్వర్యంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోసంగి కులస్తుల పై కొందరు గోషికేలు చేస్తున్నా ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిజమైన గోసంగిలు ఎవరనేది ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.కానీ గోషికేలు చేస్తున్న ఆరోపణలను అదునుగా తీసుకొని కొందరు వారి రాజకీయ లబ్ధి కోసం నిజమైన గోసంగిలమైన మమ్మల్ని బెడ బుడగ జంగాలు గా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ విషయం పై గతంలో కొందరు గోసంగి కులస్తులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారనీ తెలిపారు.డి.ఎల్.యస్.సి కమిటీకి మేము కట్టుబడి ఉన్నామనీ వారు తెలిపారు. ఇక మీదట గోసికె వారు మాపై ఎలాంటి తప్పుడు ఆరోపణలు చేయకుండా వారికి మీ ద్వారా ఆదేశాలు జారీచేయవలసినదిగా విన్నవిస్తున్నామనీ పేర్కొన్నారు.

ఇక మీదట మా ఆత్మస్థైర్యాన్ని సమాజంలో ఇ బ్బంది పెట్టే పరిస్థితులు రాకుండా ఇరువర్గాలు ఎలాంటి చర్యలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోసంగి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యంగా ముందుకు వెళ్లి విజయం సాధించాలి



**రాజంపేట, నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో జీవితంలో లక్ష్యాలు మరియు సవాళ్లు అనే అంశంపై ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ మరియు ప్రసిద్ధ స్పీకర్ రమేష్ చైతన్య విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ సమస్యలు అనివార్యమని, వాటిని ఎలా స్వీకరించి పరిష్కరించాలో నేర్చుకోవడమే విజయం సాధించడానికి కీలకమని ఆయన పేర్కొన్నారు. చిన్న చిన్న సమస్యలకే భయపడి యువత ఆత్మహత్యలకు పాల్పడటం చాలా దురదృష్టకరమని, ఇది వ్యక్తిగతంగా, కుటుంబానికి, సమాజానికి తీరని నష్టం కలిగిస్తుందని రమేష్ చైతన్య హెచ్చరించారు. సమస్యలను సానుకూల దృక్పథంతో చూడడం ద్వారా అవి కొత్త ఆవిష్కరణలకు దోహదం చేస్తాయని వివరించారు. ఉదాహరణగా, రెండు చేతులు, రెండు కాళ్లు లేనప్పటికీ నిక్ వుజిసిక్ తన జీవితంలో ఎన్నో విజయాలు సాధించి ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. అదేవిధంగా, చిన్నతనంలో పోలియో బారిన పడి ఆరు సంవత్సరాల పాటు కదలలేని స్థితిలో ఉన్న విల్మా రూడాల్ఫ్, ఒలింపిక్స్లో నాలుగు బంగారు పతకాలు సాధించి చరిత్ర సృష్టించిందని ఆయన ప్రస్తావించారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి, క్రమశిక్షణతో దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీమతి శ్రీవా ణి మరియు విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాలపై సమీక్షా



**కామారెడ్డి బ్యూరో, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):** మాతా శిశు మరణాలను అరికట్టాలని, క్షేత్ర సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాతా శిశు మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు జరిగిన మాతా శిశు మరణాలు నివారించగలిగినవి ఉన్నప్పటికినీ క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన రాహిత్యం వలన సంభవించాయనీ తెలిపారు. ఇకముందు జరిగే మాతా శిశు మరణాలకు సంబంధించిన నివేదికలను ఏ రోజు కారోజు జిల్లా కలెక్టర్ కు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.క్షేత్ర స్థాయి సిబ్బంది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఫీల్డ్ లో ఉండాలని అన్నారు. మాతా శిశు మరణాలు సంభవించకుండా సూప ర్వైజర్లు, ఆశ, ఏఎన్ఎం లు, మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమా వేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, డి.సి.హెచ్.ఎస్. డా. విజయ లక్ష్మి, మెడికల్ కాలేజి సూప రింటెండెంట్ డా. ఫరీదా, పి..ఓ.,ఎం.హెచ్.ఎన్. డా. శ్రీఖ ర్, డిప్యూటీ డేమో ఆర్.వేణుగోపాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాదులు బుధవారం విధుల బహిష్కరణ



**బాన్సువాడ ఆర్ సి, నవంబర్ 27(ప్రజాజ్యోతి ):** నిజామాబాద్ నగరంలో న్యాయవాదిపై జరిగిన దాడిని నిరసిస్తూ బుధవారం బాన్సువాడ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. న్యాయవాదిపై జరిగిన దాడి హేయమైన చర్యగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణమూర్తి, రమాకాంత్, లక్ష్మిరెడ్డి, అయ్యల ఆనంద్, మొగులయ్య, ఖలీల్, దత్తాత్రేయ, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



**రాజంపేట, నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని పొందుర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దృష్టిలోపాలను గుర్తించి, అవసరమైన సలహాలు అందించారు. కంటి వైద్యాధికారి రవీందర్ పటేల్, మాట్లాడుతూ, కంటి వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. దృష్టి సమస్యలు ఉన్నవారు వెంటనే కంటి పరీక్షలు చేయించుకుని అవసరమైన కంటకాలు లేదా అద్దాలను వాడాలని సూచించారు. విద్యార్థుల దృష్టి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

## శనగ పంటలో పురుగు నివారణ సూచనలు



**రాజంపేట, నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో బుధవారం శనగ పంటను మండల వ్యవసాయ అధికారిని ఏ. శృతి, పరిశీలించారు. యాసంగి శనగ పంటలో పూత మరియు కాయ దశలో పచ్చ పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. పురుగు నివారణ కోసం మొగ్గ దశలో వేప నూనె 5 మి.లీ. / లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు, ఎకరాకు 60 మి.లీ. పిచికారి చేసి ప్రభావాన్ని తగ్గించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ విస్తరణ అధికారి శిల్ప, సొసైటీ వైస్ చైర్మన్ ఆమిదాల రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేయాలి

*తహసీల్దార్



**రాజంపేట, నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని రాజంపేట తహసీల్దార్ అనిల్ కుమార్, సూచించారు. రాజంపేట మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో నిర్వహించిన మహిళ సమైక్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని, ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి వాటిని పూర్తిగా నిర్మూలించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, మరియు చిన్న పిల్లల ఆరోగ్యం కోసం సరైన పోషకాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే ప్రతి ఇంట్లో మరుగుదొడి వాడకాన్ని ప్రోత్సహించి పరిశుభ్రతను కాపాడుకోవాలని సూచించారు. అదనంగా, 18 సంవత్సరాలు నిండిన వారు తమ ఓటు హక్కును ఉపయోగించుకునేందుకు దరఖాస్తు చేసుకోవడం చాలా ముఖ్యం అని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామసంఘ సభ్యులు, సీసీ, వీవోఏ మరియు ఇతర గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ట్యాంపరింగ్ చేయబడవు

**కామారెడ్డి బ్యూరో, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):** ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ చేసిన వాదనలను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి.వరాలే లతో కూడిన ధర్మాసనం తిరస్కరించిందని తెలిపారు. ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం.ల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తి చూపిందని తెలిపారు.

## ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

*డిఆర్డీఓ పీడీ జయదేవ్ అర్య



**జగదేవపూర్:27(ప్రజాజ్యోతి)** ధాన్యాన్ని దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దని సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం 500 బోనస్ అందిస్తుందని డిఆర్డిఓ పిడి జయదేవ్ ఆర్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మునిగడప గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. సన్నరకం ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు వందల బోనస్ అదనంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. రైతులకు అందుబాటులో సన్న రకం వడ్ల కొనుగోలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం అధికంగా ఉన్న గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు సహకరించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, డిపిఎం వాసుదేవ్, ఏపిఎం కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఆర్ చేసి యువకుడిని కాపాడిన కానిస్టేబుల్

* సిపి అనురాధ, ఏసిపి పురుషోత్తం అభినందనలు



**జగదేవపూర్: 27(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన వంటేరు సందీప్ రెడ్డి అనే యువకుడు ఆర్థిక సమస్యలతో మంగళవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించాడు. నమ్మదగిన సమాచారం మేరకు జగదేవపూర్ బ్లూ కోట్ కానిస్టేబుల్ లింగం లొకేషన్ ద్వారా సందీప్ రెడ్డి ఇంటికి వెళ్లి ఉరి వేసుకున్న గది తలుపులు పగులగొట్టి యువకుని కిందకు దించాడు. ఉరి వేసుకోవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన సందీప్ రెడ్డికి వెంటనే సీపీఆర్ చేశాడు. యువకునికి స్పృహ రాగానే గజ్వేల్ ఆసుపత్రికి పంపించారు. గజ్వేల్ హాస్పిటల్ లో సందీప్ రెడ్డికి ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించారు. యశోద ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్న సందీప్ రెడ్డి ఆరోగ్యం నిలకడగానే ఉంది. సిపిఆర్ చేసి యువకుని ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ లింగంను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ, ఏసీపీ పురుషోత్తం, యువకుని కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

## నిరుపేద యువతి వివాహానికి చేయూత


-ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్



**రాయపోల్ నవంబర్ 27 ప్రజా జ్యోతి** పేదరికంతో ఆడబిడ్డ పెళ్లి చేయాలంటేనే తల్లిదండ్రులకు గుండె భారంగా అవుతుందని నిరుపేద యువతీ వివాహానికి మానవత్వంతో చేయూతనివ్వడం జరిగిందని ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో నిరుపేద యువత వివాహానికి బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాలు ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సూరంపల్లి గ్రామానికి చెందిన గంగాధరి స్వరూప- సైదయ్య దంపతులకు ముగ్గురు కూతుర్లు కాగా గతంలో పెద్ద కూతురు వివాహం చేశారు. రెండవ కూతురు స్వాతి వివాహం చేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని మా దృష్టికి రాగా మా వంతు సహకారంగా ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతి వివాహానికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా మానవతావాదులు వీరి వివాహానికి సహాయం చేసి ఆడబిడ్డ పెళ్లి ఘనంగా జరగడానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఏ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు,ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జర్నలిస్ట్ పుట్ట రాజు, స్వాతి, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సి సి 76 దినోత్సవ వేడుకలు

**జహీరాబాద్, నవంబర్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** రంజోల్ శ్రీ సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు ఎన్‌సిసి దినోత్సవం సందర్భంగా నవంబర్ 21 నుండి 26వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు 1వ రోజు చెట్ల పెంపకం 2వ రోజు వ్యర్థ పదార్థాల నిర్వహణ 3వ రోజు అనాథాశ్రమ సందర్శన 4వ రోజు రక్తదాన శిబిరంలో చివరి ఎన్‌సిసి పాట ఎన్‌సిసి ప్రతిజ్ఞతో ఎన్‌సిసి దినోత్సవ వేడుకలు ముగుస్తాయి కళాశాల విద్యార్థులు మరియు రంజోల్ పరిసర ప్రజలు 29 యూనిట్ల రక్తాన్ని దానం చేసినట్లు ప్రిన్సిపాల్ డా .సువర్ణ లత మరియు ఎన్ సిసి, ఏ ఎన్ ఓ అధికారి లెఫ్టినెంట్ . కె. సంతోషి తెలిపారు, ఈ కార్యక్రమంలో అధికారులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## పట్టుపురుగులకు రోగాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

-పట్టు పరిశ్రమ శాఖ ఏడి ఇంద్రసేనారెడ్డి




**చిన్నకోడూర్ ,నవంబర్ 27( ప్రజా జ్యోతి):** మండల పరిధి చంద్లాపూర్ గ్రామంలోని పట్టుపురుగులు పెంచే రైతులు వాటికి రోగాలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకుంటే పంట దిగుబడి అధికంగా వస్తుందని పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం రైతు దినోత్సవం సందర్భంగా చంద్లాపూర్ గ్రామంలో పెద్దోళ్ల నరసింహులు వ్యవసాయ క్షేత్రం వద్ద ములుగు పట్టు పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాలోని పట్టు రైతులకు అవగాహన సదస్సులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టుపురుగులకు రోగాలు రాకుండా నాణ్యమైన ఆకును అందివ్వాలని తెలిపారు. మల్బరీ తోటలకు పచ్చిరొట్ట పశువుల పేడ తదితర సేంద్రియ ఎరువులను వేయడం వల్ల ఆకు నాణ్యతగా వస్తుందన్నారు. పట్టుపురుగుల షెడ్ లో పురుగులకు అవసరమైన ఉష్ణోగ్రత ఉంచాలని, వాటికి పెంపకానికి సరిపోయేంత స్థలం కేటాయించాలని, రోగాల నివారణకు విజేత, బ్లీచింగ్ పౌడర్, సున్నం, అస్త్ర, ఫార్మలిన్ వంటి మందులను అధికారులు సూచించిన మోతాదులోనే వాడాలని తెలిపారు.పాలపురుగు, సున్నం కట్టు రోగం, నాన్ స్పిన్నింగ్ తదితర రోగాలు రాకుండా ఎలాంటి మందులు వాడాలో వివరించారు. మల్బరీ తోటకు ఎరువులు ఏవేవి ఏ మోతాదులో వాడాలో తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కుమార్, సెంట్రల్ సిల్క్ బోర్డ్ టెక్నికల్ అధికారి రాఘవేందర్, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి శర్మ, మల్లేశం, జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షులు పెద్ద ఐలయ్య, గౌరవ అధ్యక్షులు పెద్దోళ్ల నరసింహులు, రంగదాసు, బి. నర్సింలు, పిల్లి శీను, బి. మహేష్, రామచంద్రం, యాదగిరి, జిల్లాలోని వివిధ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పోటు ప్రసాద్ మరణం నాకు తీరని లోటు



* కూనంనేని సాంబశివరావు

**జహీరాబాద్, నవంబర్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్న రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర ఏఐటీసీ నాయకులు కామ్రేడ్ పోటు ప్రసాద్ అకస్మాత్తుగా వాకింగ్ లోనే 60 సంవత్సరాలు నిండకుండానే మరణించడం చాలా దురదృష్టకరం. రాష్ట్ర ఏఐఎస్ఎఫ్ లో పనిచేసి విద్యార్థి ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా పోటు ప్రసాదు కీలకంగా పనిచేశారు. హైదరాబాద్ లో జరిగిన విద్యుత్ ఉద్యమం పోరాటంలో పోలీసుల దెబ్బలు, గుర్రాలతో తొక్కించి గాయపరిచినా ఆ రోజుల్లో ధైర్యంగా పోలీసులని ఎదుర్కొని అరెస్టయ్యారు. అలాగే భూ సమస్య పైన కామ్రేడ్ నారాయణ, కామ్రేడ్ రాఘవులు నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో ఖమ్మంలో భూ పోరాటంలో పాల్గొని పోలీసులతో దెబ్బలు తిని రక్తం కారుతున్నా వెనుతిరగకుండా నిలబడ్డాడు. కామ్రేడ్ పువ్వాడ నాగేశ్వర రావు, కామ్రేడ్ సిద్ధి వెంకటేశ్వర్లు, కామ్రేడ్ చౌదరికి, నాకు అత్యంత సన్నిహితుడు. రాష్ట్ర పార్టీ సమావేశాలలో కీలకమైన అంశాల పైన చక్కగా విశ్లేషణ చేసి మాట్లాడే మేధావి కామ్రేడ్ పోటు ప్రసాద్. ఖమ్మంలో పార్టీ స్టడీ సర్కిల్ పెట్టి అనేకమందికి పార్టీ పట్ల, ఇతర విద్య అంశాల పట్ల అవగాహన కల్పించడంలో, ఇప్పటికీ విద్యార్థి యువజన సంఘాలకు దిశా దశ నిర్దేశించడంలో చురుకుగా పాల్గొంటున్నాడు. నల్గొండ జిల్లా రంగాపురంలో పోటు ప్రసాద్ పుట్టారు. ఆయన తండ్రి రాఘవయ్య అనేక సంవత్సరాలు జైలు జీవితం అనుభ వించారు. అనేక కేసుల్లో ఇరికించబడ్డారు. పోటు ప్రసాద్ నాయనమ్మ ఎర్రమ్మ తెలంగాణ రజాకార్లు, పోలీసులు పెట్టిన బాధలకు ఊరు విడిచి ఆంధ్రాలో తల దాచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఆమె చాకలి ఐలమ్మ లాగా వీర వనిత. వారి కుటుంబం మొత్తం కమ్యూనిస్టు పార్టీని వదలకుండా ఉన్నారు. ఆస్తులు అన్ని కరిగిపోయినా ఉత్తమ కమ్యూనిస్టు గానే ఉన్నాడు ప్రసాద్. ఆయన అక్క పోటు కళావతి పార్టీలో కీలకంగా పనిచేస్తూ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా పని చేసింది. మహిళా సమైక్య ఉద్యమంలో కీలకంగా పాత్ర పోషిస్తుంది. ప్రసాద్ అన్నా తమ్ముడు ఆయన మేనకోడలు అందరూ కూడా కమ్యూనిస్టు పార్టీలోనే ఉంటూ యాక్టివ్ గా పాల్గొంటున్నారు. పార్టీ ఎలాంటి కార్యక్రమం చేసిన వారి కుటుంబం మొత్తం ముందుంటుంది. అటువంటి ప్రసాదు రెండుసార్లు గుండె ఆపరేషన్ చేయించుకుని ఉదయం నుండి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో మునిగిపోయి చనిపోవడం బాధాకరం. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా పట్టుదలతో కర్తవ్య దీక్షతో నిర్వహించే ఉత్తమ కమ్యూనిస్టు పోటు ప్రసాద్. పుస్తకాలు చదవడం, విషయాలపై అవగాహన పెంచుకోవడంలో మంచి అధ్యయనశాలి. సైదాంతిక సమస్య వచ్చినప్పుడు చాలా గొప్పగా కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాన్ని, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని ఇతరులకు చెప్పి ఒప్పించడంలో ఎంతో నేర్పరి. పోటు ప్రసాద్ మరణం నాకు తీరని లోటు. ఆయనకు నా విప్లవ జోహార్లు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలలొద్దిన్.సీపీఐ డివిజన్ కార్యదర్శి కె. నర్సిములు, అజీమ్, కరిమ్, గౌస్, సామి, శకర్, జావిద్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 29 దీక్ష దివాస్ విజయవంతం చేయండి

* బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్



**జగదేవపూర్:27(ప్రజాజ్యోతి)** చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోస్తే తెలంగాణ ద్రోహుల కబంధహస్తాలలో తెలంగాణ విలువిలలాడుతుందని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పానగట్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం జగదేవపూర్ లో విలేకర్లతో మాట్లాడుతూ నవంబర్ 29న సిద్దిపేటలోని జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ దీక్ష దివాస్ కార్యక్రమం జరగనుందని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు హాజరు కానున్నారని కావున జిల్లాలోని పార్టీ ప్రముఖులు సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ జడ్పిటిసిలు , పిఎసిఎస్ చైర్మన్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడు అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని మలిదశ ఉద్యమాన్ని ప్రారంభించి సకల జనులను కూడగట్టి ఉద్యమం చేసి తెలంగాణ సాధిస్తే నాడు తెలంగాణ వద్దని ఏకే 47లతో తెలంగాణ ఉద్యమకారులను భయభ్రాంతులకు గురిచేసిన అటువంటి కుటిల నాయకుని చేతిలో తెలంగాణ నేడు విలవిలలాడుతుందని ఆరోపించారు. తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉద్యమకారుల పైన ఉందని ఇలానే చూస్తూ ఊరుకుంటే తెలంగాణ మిగలదని తెలంగాణ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిన్నాభిన్నం చేస్తున్నాడని, ఈ దీక్ష దివాస్ రేవంత్ రెడ్డికి చెంపపెట్టు కావాలని వారన్నారు.

## ఘనంగా హోతి(కె) బాలికల గురుకుల పాఠశాలలో సంవిధాన్ దివాస్

* స్వేరోస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసా




**జహీరాబాద్, నవంబర్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** 75 సంవత్సరాల రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని హోతి (కె) బాలికల గురుకుల కళాశాలలో సంవిధాన్ దివాస్ ను నిర్వహించి రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియపరచడం జరిగింది. ఈ యొక్క రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ సంఘ అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్ హాజరై విద్యార్థులు రాజ్యాంగాన్ని అనుసరించి అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని, మంచి క్రమశిక్షణతో, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారి కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమత సైనిక్ దళ్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... విద్యార్థులు విద్యార్థి దశ నుండే మత గ్రంథాలతో పాటు రాజ్యాంగాన్ని కూడా నిరంతరం చదివి సమాజంలో జరుగు తున్నటు వంటి అన్యాయాలను అక్రమాలను ఎదిరించి పురుషులతో సమానంగా కోటి పడాలని వారు చెప్పడం జరిగింది. జహీరాబాద్ రూరల్ ఎస్సై ప్రసాద్ రావు మాట్లాడుతూ... స్త్రీలకు ఏ సమస్య ఉన్న 100కు డయల్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని సిటీ ఎప్పుడు మీ వెంటే ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థి తల్లి దండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలు తమాలాగా కష్టపడకుండా మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించా లని విద్యార్థులను పాఠశాలలకు పంపిస్తున్నారని మీరు కూడా మంచిగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు వికలాంగుల జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు ఫైర్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ నర్సింలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నవంబర్ 29 దీక్ష దివాస్ విజయవంతం చేయండి!



*రాబందుల చేతుల్లో తెలంగాణ దగా పడుతుంది!
*బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్

**చిన్నకోడూర్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):** చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోస్తే తెలంగాణ ద్రోహుల కబంధహస్తాలలో తెలంగాణ విలువిలలాడుతుందని .బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 29న సిద్దిపేటలోని జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ దీక్ష దివాస్ కార్యక్రమం జరగనుందని కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ,జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ,జిల్లాలోని ఎమ్మెల్సీలు ,ఎమ్మెల్యేలు హాజరు కానున్నారు. జిల్లాలోని పార్టీ ప్రముఖులు .సీనియర్ నాయకులు సర్పంచులు .ఎంపీటీసీలు .జడ్పిటిసిలు. పిఎసిఎస్ చైర్మన్లు .గ్రామ శాఖ అధ్యక్షులు .హాజరై విజయవంతం చేయాలి .2009 నవంబర్ 29న కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడు అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని మరి దశ ఉద్యమాన్ని ప్రారంభించి సకల జనులను కూడగట్టి ఉద్యమం చేసి తెలంగాణ సాధిస్తే నాడు తెలంగాణ వద్దని ఏకే 47లతో తెలంగాణ ఉద్యమకారుల ను భయభ్రాంతులకు గురిచేసిన అటువంటి కుటిల నాయకుని చేతిలో తెలంగాణ ఈరోజు విలవిలలాడుతుందని తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉద్యమకారులను పైన ఉందని చూస్తూ ఊరుకుంటే తెలంగాణ మిగలదని తెలంగాణ రాష్ట్రాన్ని నేటి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .చిన్నాభిన్నం చేస్తున్నాడని దీక్ష దివాస్ రేవంత్ రెడ్డికి చెంపపెట్టు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, మాజీ గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, మాజీ ఎంపిటిసి ఇట్టబోయిన శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ఏంరెడ్డి భూమిరెడ్డి, కాల్వ ఎల్లయ్య, పంపరి కనకయ్య, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు గుజ్జ రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు అధిక దిగుబడులు సాధించాలి

**రాయపోల్ నవంబర్ 27 ప్రజా జ్యోతి:** రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని సువర్ణ అన్నారు. బుధవారం రాయపోలు మండలం అంకిరెడ్డిపల్లి లో ఆయిల్ ఫామ్, వడ్డేపల్లి లో డ్రాగన్ ఫ్రూట్ తోటను సాగు చేస్తున్న బొనగిరి నాగరాజు తోటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా ఆయిల్ ఫామ్ సాగు చేసే ఎస్సీ ,ఎస్టీ రైతులకు 100% , ఇతరులకు 90% సబ్సిడీపై డ్రిప్పు, మొక్కలను అందజేయడం జరుగుతుందన్నారు. ఎకరానికి నికరంగా ప్రతి సంవత్సరం 10 టన్నుల పామాయిల్ దిగుబడి వస్తుందన్నారు. 2025 జూన్ నాటికి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ఫ్యాక్టరీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఇప్పటివరకు సిద్దిపేట జిల్లాలో 11 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందన్నారు.ఆయిల్ ఫామ్ తోటలో మూడు సంవత్సరాల వరకు అంతర్ పంటలు మొక్కజొన్న వేరుశనగ ఇతర పంటలను సాగు చేసి దిగుబడులు పొందవచ్చు అన్నారు. ఆమె వెంట ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ ఆంజనేయులు, ఉద్యాన అధికారి రమేష్ , రైతులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి



**ప్రజాజ్యోతి,నేడున్యూస్:** కుటుంబాన్ని పరామర్శించిన మెదక్ ఎస్పీ ఉదయకుమార్ ,రేగోడ్: పాపన్నపేట హెడ్ కానిస్టేబుల్ వీరప్ప అనారోగ్యంతో బుధవారం ఉదయం మరణించారు. కొద్దిరోజులుగా ఊపిరితిత్తుల సంబంధిత ఇన్ఫెక్షన్ తో హైదరాబాద్లో నీ ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన వీరన్నకి ఇన్ఫెక్షన్ పెరిగిపోవడంతో చికిత్స పొందుతూ మరణించారు. ఆయన కుటుంబాన్ని మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, ఇంటెలిజెన్సీ అడిషనల్ ఎస్పీ విశ్వప్రసాద్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి లు పరామర్శించారు. పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్పీ ఉదయ్ కుమార్ మృతికి గల కారణాలను కుమారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబానికి ఖర్చులు నిమిత్తం శాఖ పరమైన నగదును భార్య బుజ్జమ్మకి అందజేశారు. వీరన్నకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. పెద్ద కుమారుడు నరేష్ పోలీస్ బెటాలియన్ లో విధులు నిర్వర్తిస్తుండగా, చిన్న కుమారుడు ప్రైవేట్ బ్యాంకులో ఉద్యోగిగా ఉన్నాడు. వీరన్న కు జానపద కలలు, బయలు నాటకాలంటే అమితమైన ప్రేమ. ఉద్యోగ విధులు నిర్వర్తిస్తూనే బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే బయలు నాటక ప్రదర్శనలో ముఖానికి రంగు వేసుకుని కాళ్ళకు గజ్జ కట్టి రంగస్థలంలో తనదైన ముద్రవేశారు. వెంకటేశ్వర బయలు నాటకం, బ్రహ్మంగారి జీవిత చరిత్ర బయలు నాటకారులు పలు పాత్రలను పోషించి ప్రేక్షకులను మెప్పించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్, రేగోడ్ ఎస్సై పోచయ్య స్థానిక మండల నాయకులు పాల్గొన్నారు.

## రంజోల్ గురుకుల కళాశాలలో బచ్ పన్ బచావో కార్యక్రమం




**జహీరాబాద్, నవంబర్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో రంజోల్ గురుకుల కళాశాలలో బచ్ పన్ బచావో కార్యక్రమం ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి, న్యాయవాది రాఘవేంద్ర నాయక్ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. న్యాయవాదులు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాల్య వివాహ నిరోధక చట్టం, సైబర్ క్రైం గురించి వివరించారు. బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియ జేసారు. బాల్య వివాహ నిరోధకత పై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సృజన, అధ్యా పకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనాన్ని అందించండి

**అల్లాదుర్గం నవంబర్ 27 (ప్రజాజ్యోతి)**అల్లాదుర్గం. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అల్లాదుర్గం లోని కస్తూర్బా బాలికల విద్యాలయం, బిసి బాలికల వసతి గృహం, బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత ప్రమాణాలు పాటించాలని, టాయిలెట్స్, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, సూపరిండెంట్ శంకర్, ఎంపీ ఓ లింగప్ప, కార్యదర్శి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో 63 మంది విద్యార్థులకు వైద్య పరీక్ష నిర్వహించిన డాక్టర్ భాస్కర్

బషీరాబాద్ నవంబర్ 27 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండలఎంపీపీఎస్ కొర్విచేడ్ విలేజ్ పాఠశాలలో బుధవారం రోజు డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో 63 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.



ఇందులో నలుగురు విద్యార్థులను తాండూర్ లోని జిల్లా ఆసుపత్రికి ఐ చెకప్ చేసుకోవడానికి రెఫర్ చేయడం జరిగింది. మిగతా విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ మరియు ఐరన్ పోలిక్ యాసిడ్ సిరప్ లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ భాను చైతన్య, ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు జగదీష్, సుభాష్ ,ఏఎన్ఎం, అంగన్వాడి తదితరులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పద్ధతిలో ప్రతి సాగు

యాలాల్ నవంబర్ 27 ప్రజా జ్యోతి
అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడానికి తేలికపాటి నేలలు చాలా అనుకూలంగా ఉంటాయని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్





తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధన స్థానం ఏరువాక కేంద్రం తాండూరు ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో పవన్ రెడ్డి పొలంలోక్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విత్తనాలు సరైన లోతులో విత్తుకోవడం ద్వారా మంచి ఫల సాయం వస్తుందన్నారు. అధిక సాంద్రత పత్తిలో కలుపు నివారణకు పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలన్నారు. కలుపు నియంత్రణకు మందులను సకాలంలో వాడడం వల్ల ఫలసాయం అధికంగా వస్తుందన్నారు. ప్రతి రైతు ఎరువుల మోతాదు నీటి యాజమాన్యం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు యమున తదితరులు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశం శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కేయంఆర్

పరిగి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):
పరిగి మండలం రంగ గ్రామములో బుధవారం జరిగిన కుర్వ వెంకటయ్య వారి గృహ ప్రవేశం శుభకార్యం లో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు.



వారితో పాటు మాజీ ఎంపీపీ కరణం అరవింద రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, రంగాపూర్ మాజీ సర్పంచ్ విజయ్, నాగేందర్ రెడ్డి, సూరప్ప, రంగాపూర్ గ్రామ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడాపూర్ మండల విద్యాధికారి కొత్తపల్లి పాఠశాలల సందర్శన

## పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న మండల విద్యాధికారి

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 27 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి పాఠశాలను చౌడాపూర్ మండల విద్యాధికారి శ్రీ రామచంద్ర సందర్శించడం జరిగింది.ప్రార్థన సమావేశంలో పాల్గొని విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులందరూ రెగ్యులర్గా పాఠశాలకు రావాలని మంచిగా చదువుకొని అన్ని పోటీ పరీక్షలలో ముందంజలో ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.తరువాత పదో తరగతి నీ సందర్శించి విద్యార్థులకు వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విషెస్ తెలపడం జరిగింది.కొత్తపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి రవికుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ మరియు కెరీర్ గైడెన్స్ పర్సనాలిటీ డెవలప్మెంట్కు సంబంధించి ఒక క్లాసు నిర్వహిస్తే బాగుంటుందని,విద్యార్థులు పరీక్షల్లో ప్రణాళిక బద్ధంగా చదవడానికి,భవిష్యత్తును ఉన్నతంగా మలుచుకోవడానికి ఉపయోగపడుతుందని విద్యాధికారిని కోరడం జరిగింది.దానికి త్వరలోనే అట్టి ఏర్పాటు చేస్తామని విద్యాధికారి చెప్పడం జరిగింది.విద్యార్థులకు సక్రమంగా భోజనం మెనూ ప్రకారం అందుతుందా అని విద్యార్థులను అడిగి మరీ తెలుసుకున్నారు.పదవ తరగతి విద్యార్థులు సాయంత్రం స్పెషల్ క్లాస్సెస్ ఉండడంవల్ల స్నాక్స్ అందించాలని కోరడం జరిగింది.ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని విద్యాధికారి గారు హామీ ఇవ్వడం జరిగింది.



# డైల్ 100 కాల్స్ పైన నిర్లక్ష్యం చేస్తే కఠినమైనా చర్యలు.

– జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 27(ప్రజా జ్యోతి):
డయల్ 100 కాల్స్ పై నిర్లక్ష్యం చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పోలీసు అధికారులను హెచ్చరించారు. బుధవారం జిల్లా పోలీస్



కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతు పోలీస్ అధికారులు పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలన్నారు, కేసులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ నందు నమోదు చేయాలని. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి కంప్లైంట్ తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని. సీసీటీవీ ల పైన ప్రజలలో అవగాహనా పెంచి, సీసీటీవీల ఏర్పాటుకు తోడ్పాడాలి. ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీటీవీ ల పైన ప్రత్యేక నిఘా పెట్టిలని. డైల్ 100 ద్వారా వచ్చే పిర్యాదుల పట్ల ఎవరు కూడా నిర్లక్ష్యం వహించకూడదని నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వర్టికల్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని,



పోలీస్ వాహనాలను ఎప్పటికప్పుడు సర్వీసింగ్ లు చేసి మంచి కండిషన్ లో పెట్టుకోవాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ కేసులకు సంబంధించిన ఫైల్స్ పరిశీలించారు.
ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ య. రవీందర్ రెడ్డి , పరిగి, వికారాబాద్, తాండూర్ ఏ ఆర్, డి.ఎస్.పి అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు,ఆర్ఐ లు,ఇన్స్పెక్టర్ లు, ఎస్సై లు, ఆర్ఎస్సై లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# శరణం శరణం అయ్యప్పస్వామి శరణం అయ్యప్ప

## గాజుల రామారం లో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి , (ప్రజా జ్యోతి )నవంబర్ 27
125 – గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ లో కిషోర్



యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ శ్రీ ధర్మశస్త్ర శరణం అయ్యప్పను కొలవడం ద్వారా ఈతిభాదలు తొలగి జీవితంలో సుఖశాంతులు చేకూరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్



యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం ఖాన్, నాయకులు మూసా ఖాన్, ఇమ్రాన్ బెగ్, వాహీధ్, సాయిబాబా, అసిఫ్, అజయ్ గుప్త, శివ కుమార్, నారాయణ్, బాబీ చౌదరి, చిన్నా చౌదరి, శాకీర్, మక్సుధ్ అలీ, శ్రవణ్, జునైధ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హరిహరసుతుడు అయ్యప్ప సేవలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

(ప్రజా జ్యోతి )నవంబర్ 27 మేడ్చల్ జిల్లా ప్రతినిధి



125 – గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ... అయ్యప్ప నామస్మరణతో చేపట్టే ప్రతీ పనిలో విజయం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం ఖాన్, నాయకులు మూసా ఖాన్, ఇమ్రాన్ బెగ్, వాహీధ్, శాకీర్, మక్సుధ్ అలీ, శ్రవణ్, జునైధ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

కూకట్ పల్లి, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :
నిరుపేదల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. కూకట్ పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, కూకట్ పల్లి (పార్ట్) డివిజన్ ల పరిధిలోని పలువురికి కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 173 మంది లబ్ధిదారులకు 1,73,20,068/–ఒక కోటి డెబ్బై మూడు లక్షల ఇరవై వేల అరవై ఎనిమిది రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ 73 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని కొనియాడారు. నిరుపేదల అడ బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా, మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది, ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో



సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలనే సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు.
ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, ప్రసాద్, లక్ష్మీనారాయణ, కాశినాథ్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, ఎల్లం నాయుడు, అష్రాఫ్, పోశెట్టి గౌడ్, శ్రీహరి, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా

కూకట్ పల్లి, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :
మదర్సాలో ఉండే విద్యార్థులు, మౌల్ సాబ్ కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సొంత నిధులతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసి గొప్ప మనసు చాటుకున్నారు. కూకట్ పల్లి నియోజక వర్గంలోని ఓల్డ్ బోయిన్ పల్లి హాఫీజ్ పేట్ లో మదర్సా సిరాజుల్ ఉలుం లో 400 మంది చదువుకునే విద్యార్థులు, మౌల్ సాబ్ కరెంటు బిల్లులు కట్టలేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి పరిశీలించారు. అనంతరం చదువుకునే విద్యార్థులు మౌల్ సాబ్ ఇబ్బందులు పడకుండా కరెంట్ బిల్లు కట్టకుండా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం ఎమ్మెల్యే సొంత నిధులు 26 లక్షల రూపాయలతో సోలార్ పవర్ ప్లాంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు విద్యార్థులకు అన్ని వర్గాల వారికి ఎలాంటి కష్టాలు వచ్చినా తానుండగా ఉంటానని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తనను సంప్రదించవచ్చని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, మౌలానా ఖలీద్ సాహెబ్, మౌలానా సాబీర్ సాహెబ్, మార్గుబ్ అలం సాహెబ్, నరేందర్ గౌడ్, గౌసుద్దీన్, ఇర్ఫాన్ సాహెబ్, సయ్యద్ సాహెబ్ జంగయ్య, మెహరాజ్, హెూమర్ , బాబా కబీర్ విజయ్ హరినాథ్, షేక్ అహ్మద్ లు పాల్గొన్నారు.



## భరత్ నగర్ కాలనీ లోస్థానిక సమస్యలపై అధికారులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటన

బాలానగర్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :
కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో బుధవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్,



జిహెచ్ఎంసి అధికారులు డి ఈ శంకర్, ఏ ఇ రాధాకృష్ణ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ జమీల్ తో కలిసి కాలనీలో పారిశుధ్యం పై, అక్కడక్కడ పెండింగ్లో ఉన్న రోడ్ల సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ భరత్ నగర్ కాలనీలో ఎప్పటికప్పుడు పారిశుద్యం, వీధులు శుభ్రపరిచే వాళ్ళు ఎప్పటికప్పుడు రొడ్లని శుభ్రపరిచే విధంగా వాళ్ళని పర్యవేక్షించాలని స్థానిక జవాన్లను, ఎస్ఎఫ్ఏ లను ఆదేశించారు. అదేవిధంగా ఎల్ఐజి లో పెండింగ్ లో ఉన్న రోడ్లు అతి త్వరలో ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జనరల్ సెక్రటరీ సుదర్శన్ రెడ్డి, విజయ్ కుమార్ వేణు, సాంబశివరెడ్డి, సోమయ్య, ఉమావతీగౌడ్, జ్యోతి గౌడ్, శ్రీను, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని మహానాయకుడు

## ప్రజలతో మమేకమై అభివృద్ధిలో ముందుకు సాగుతున్న మహానేత ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

యాలాల్ నవంబర్ 27 ప్రజా జ్యోతి
వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు అక్బర్ బాబా వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తాండూర్ అభివృద్ధిలో ప్రజలు తో మమేకమై





ముందుకు సాగుతున్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు కో ఆప్షన్ జిల్లా మాజీ అధ్యక్షులు అక్బర్ బాబా అన్నారు, సంవత్సరం లోనే పరిపాలన దీక్షనుగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి మచ్చలేని మహా నాయకుడిగా ముందుకు సాగుతున్నాడని కొన్ని ఆడారు పిలిస్తే ప్రజలకు నేనున్నానంటూ భరోసానిస్తూ వారంలో నాలుగు రోజులు తాండూర్ లోనే ప్రజలకు సమయం ఇస్తున్న నాయకుడని కొనియాడారు ప్రతిపక్షం విపక్షం అనేది లేకుండా ప్రజల పక్షాన పని చేస్తున్నారని అన్నారు వందల కోట్ల రూపాయలను తాండూర్ అభివృద్ధికి తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ అహర్నిశలు సబ్బండ వర్గాల ప్రజల కోసం పనిచేసే నాయకుడు అన్నారు డిసెంబర్ 7న ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు చేపట్టి సంవత్సరకాలాన్ని పూర్తిచేసుకొబోతున్న సందర్భంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు మరో నాలుగు సంవత్సరాలలో తాండూరు రూపురేఖలు మార్చే దిశగా అడుగులువేయాలని అయన ఆకాంక్షించారు,

# బాల్య వివాహాలను అరికట్టాలి

## జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ నర్సింలు

మోమిన్ పెట్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి )
భారతదేశ వ్యాప్తంగా జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ నర్సింలు అన్నారు బుధవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు బాల్యవిహాలు అరికట్టాలని



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో బాల్యవిహాలు అరికట్టాలని గ్రామాలలో అంగన్వాడి టీచర్స్ శ్రద్ధ వహించాలని అన్నారు బాల్యవిహాలు జరిగే విషయాలను వెంటనే ఉన్నతాధికారులకు తెలుపాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విమల అంగన్వాడి టీచర్స్ ప్రమీల వసంత రేణుక భాగ్య మమత ఆశా వర్కర్స్ కిషోర్ బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్య టెస్టులు చేయించాలి

– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 27(ప్రజా జ్యోతి):
జిల్లా లోని ప్రభుత్వ హాస్టల్స్, స్కూల్స్ లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు ఆరోగ్య టెస్ట్ లు చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారము జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయమును పరిశీలించారు. వైద్య



అధికారులతో మాట్లాడుతూ శీత కాలంలో వచ్చే వ్యాదులపై హాస్టల్ సిభంది కి మరియు విద్యార్థులకు తగిన అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ హాస్టల్స్ పాటశాలలో విద్యార్థులు ఆరోగ్య స్టితి గతులను పరిశీలించి అవసరమైన వారికి చికిత్స నిస్తూ అవగాహనా కలిపించాలని అన్నారు. మందులు అందుబాటులో ఉంచాలని , జిల్లాలో ఉండే అన్ని స్కూల్స్ లో ఉండే విద్యార్థులకు శీతాకాలం దగ్గు జలుబు, జ్వరము వచ్చే అవకాశమున్నందున విద్యార్థులకు ఆరోగ్య టెస్ట్ లు చేయాలనీ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య వైద్యాదికారి వెంకట రవణ, డిప్యుటీ డి ఏం అండ్ ఎచ్ ఓ జీవరాజు తదితరులు ఉన్నారు.

# నేడు సత్య సాయి సేవా సమితిలో ఉచిత కంటి వైద్య శిబిరం

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 27(ప్రజా జ్యోతి): నేడు వికారాబాద్ సత్యసాయి సేవా సమితి సమక్షంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్ తెలియజేశారు. నవంబర్ 28న గురువారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు మ్యాక్సీవిజన్ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు నిర్వహించబడునని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ డా సత్యనారాయణ గౌడ్ ,సేవాదళ్ సభ్యులు తెలియజేశారు. సద్గురు సాయి రామ్ హాస్పిటల్ దగ్గర,బస్ స్టేషన్ ప్రక్కన సాయి సేవా సమితి సమక్షంలో కంటి పరీక్షలు నిర్వహిస్తారని మిగతా వివరాలకు 9440002100, 9989916290 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.



## విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

### బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 27, (ప్రజాజ్యోతి): విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాలేదనే నెపంతో, విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇచ్చేందుకు అనేక కళాశాలలు నిరాకరిస్తున్నాయన్నారు.



సర్టిఫికెట్లు కళాశాలలో ఇవ్వని కారణంగా పై చదువులు చదువుకోలేని పరిస్థితుల్లో అనేకమంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదల లో అలసత్వం ప్రదర్శిస్తూ , విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని , లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మండల స్థాయి సైన్స్ టాలెంట్, వ్యాసరచన పోటీలు

చొప్పదండి ,నవంబర్ 27 ( ప్రజా జ్యోతి): స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం మండల విద్యాధికారి దీక్షితులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్, వ్యాసరచన పోటీలను



నిర్వహించారు.ఎంఈఓ మాట్లాడుతూ రాతితో నిప్పును రాచేసిన ఆదిమకాలం నుండి నింగిలోకి రాకెట్ను పంపిస్తున్న నేటి ఆధునిక యుగం వరకు సైన్స్ మానవ జీవితాన్ని అనునిత్యం ప్రభావితం చేస్తూనే ఉందన్నారు.నాటి చక్రం రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తే,నేటి సెల్ ఫోన్ అరచేతిలో ప్రపంచాన్ని ఆవిష్కరిస్తుందన్నారు.సైన్స్ లో ప్రయోగాలు మానవ జీవితాన్ని మరింత సౌకర్యవంతంగా చేస్తుందన్నారు.కావున విద్యార్థులు విద్యలో ప్రయోగాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.చెకుముకి టాలెంట్ టెస్టులో విజేతగా జెడ్పిహెచ్ఎస్ ఆర్నకొండ టీం,రినవేబుల్ఎనర్జీ రిసోర్సెస్ అంశంపై వ్యాసరచనలో డి.శ్రీరుతిక్ (జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ చొప్పదండి),కే.సాత్విక్ (వీణాధి హై స్కూల్),కే.సాహిత్య(యుపిఎస్ రేవెల్లి)లు ప్రథమ,ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచారు.

## ఎంఈవో లు రోజుకో పాఠశాల సందర్శించాలి

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 27, (ప్రజాజ్యోతి) తమ మండలంలోని రోజుకో పాఠశాల సందర్శిస్తూ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. ఎంఈఓలకు సూచించారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేటప్పుడు కార్మికులు.. అన్ని





జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. సరుకుల నిల్వ గది, రికార్డులు పరిశీలించి నాణ్యత పాటిస్తున్నారో.. లేదో చూడాలన్నారు. విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం చేసి ఏవైనా సమస్యలు ఉంటే తెలుసుకోవాలన్నారు. వీలైతే విద్యార్థుల తల్లిదండ్రులను కూడా పాఠశాలకు రప్పించి వారి సమక్షంలో భోజనం చేయాలన్నారు. పౌష్టికాహారం విషయంలో రాజీ పడొద్దని.. మెనూ పాటించేలా చూడాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం, ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులకు సెల్ ఫోన్ అనుమతించొద్దన్నారు. విద్యార్థులు అస్వస్థతకు గురైతే ఆర్ఎంపీల వద్దకు వెళ్లకుండా పీహెచ్ సీ వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు. ఉపాధ్యాయులు.. పాఠాలతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలను బోధించేలా చర్యలు చేపట్టాలని ఎంఈఓలకు సూచించారు. హాస్టల నిర్వహణపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనను సంప్రదించాలని సూచించారు. డీఈఓ జనార్ధన్ రావు, వివిధ మండలాల ఎంఈఓ లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో స్మశాన వాటిక పునరుద్ధరీకరరణ

సుల్తానాబాద్, నవంబర్-27 ( ప్రజా జ్యోతి): సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల గ్రామానికి చెందిన స్మశాన వాటిక, పాలకుల నిర్లక్ష్యం కారణంగా కలుపు మొక్కలు, గడ్డి విపరీతంగా పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్, క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్ కుమార్,జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ వలస నీలయ్య లు మాట్లాడుతూ, స్మశాన వాటికలో పేరుకుపోయిన గడ్డి, పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లను, తుంగను ఎర్రబెల్లి సుదీర్ రావు సహకారంతో జెసిబి సహాయంతో శుద్ధి చేయడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం వాటర్ సప్లై, లైటింగ్, గదుల నిర్మాణం, స్నానపు గదులు ఇతర సౌకర్యాలు,ప్రజల కొరకు సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్మశాన వాటిక ఆధునికీకరణ కు పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు అవుతుందని, దీనికి దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి తోచిన సహాయం చేయాలని కోరారు. ఈ స్మశాన వాటికను ఆధునికీకరణ చేసినట్లయితే, సుల్తానాబాద్ పూసాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, మా లయన్స్ క్లబ్ తరఫున వైకుంఠ రథాన్ని సమకూరుస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కో ఆర్డినేటర్ జూలూరి అశోక్, కార్యదర్శి పిట్టల వెంకన్న, కోశాధికారి పూసాల సాంబమూర్తి, ఎర్రబెల్లి సుదీర్ రావు,కోడూరి సతీష్, నరేందర్, హర్ష, తమ్మన వేణి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు సర్కారు అండ

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ,నవంబర్ 27 ( ప్రజా జ్యోతి): గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు సందరగిరి రమేష్ కుటుంబానికి ఎమ్మెల్యే మేడిపల్లి



సత్యం రూ. 5 లక్షల పరిహారం ప్రొసీడింగ్ పత్రం అందజేశారు. రమేష్ అబుదబిలో పనిచేస్తూ గుండెపోటుతో అక్కడే మృతి చెందాడు.వీరిది నిరుపేద కుటుంబం కావడం, ఆస్తిపాస్తులు లేకపోవడం తో భార్య, ఇద్దరు పిల్లలు దిక్కులేని వారు అయ్యారు.దీంతో స్థానిక నాయకులు వీరి కుటుంబ పరిస్థితిని ఎమ్మెల్యే సత్యం దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబ పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రూ. 5లక్షల పరిహారం మంజూరు చేయించారు. కరీంనగర్ లోని ఆయన నివాసంలో మంజూరి పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లి, అనివార్య కారణాలతో అక్కడే మృతి చెందిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎన్నారై పాలసీని అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కాగా ఆపదలో ఉన్న తమ కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పురుమల్ల మనోహర్, దొమకొండ మహేష్,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మ్యాక వినోద్, సురేష్, కార్తిక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ న్ దొంగతనం జరిగితే వెంటనే ఫిర్యాదు చేయాలి

### – 50 సెల్ ఫోన్లు అప్పగింత – హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి

హుజురాబాద్, నవంబర్ 27 ప్రజా జ్యోతి : హుజురాబాద్ డివిజన్ పరిధిలో గత కొంతకాలంగా సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం (సి ఈ ఐ ఆర్) లో ఫిర్యాదు చేయగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి



సుమారు 50 ఫోన్లు కనిపెట్టి బుధవారం హుజురాబాద్ ఏసీపీ కార్యాలయంలో ఫోన్లు తిరిగి బాధితులందరికీ అందజేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ... సెల్ ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. సెల్ ఫోన్ లో ముఖ్యమైన డాటా ను చాలా జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. అలాగే సీఈ ఐఆర్ వెబ్ సైట్ లో బాధితులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ ఐఎంఈఐ నెంబర్ తో పాటు మిగతా వివరాలను పొందుపరిచితే పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న సెల్ ఫోన్లను కనుగొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు తమ ఫోన్ లో ఆంటీ తెఫ్ట్ అనే సెట్టింగ్ ను ఆన్ చేయడం ద్వారా మొబైల్ ఫోన్ పోతే మా సెల్ ఫోన్ ఆన్ అయిన వెంటనే లొకేషన్ వస్తుందని తెలిపారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ... ఇంత పెద్ద మొత్తంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లు కనిపెట్టి అందించడం అభినందనీయమని అన్నారు. పోలీసులు తమ విలువైన సమయాన్ని ప్రజా శ్రేయస్సు కోసం వినియోగించి తమకు ఫోన్లు తిరిగి ఇప్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులంతా పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐలు తిరుమల గౌడ్, పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐలు వరగంటి రవి, కిషోర్, ఎస్సైలు తోట తిరుపతి, ఎన్. రాజకుమార్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల పాలిట శాపంగా మారుతున్న మధ్యాహ్న భోజన పథకం

### – ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్

హుజురాబాద్, నవంబర్ 27, ప్రజా జ్యోతి : తెలంగాణ వ్యాప్తంగా మధ్యాహ్న భోజనంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని, విద్యార్థుల పాలిట మధ్యాహ్న భోజనం శాపంగా మారుతుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన



బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గడిచిన వారం రోజుల నుంచి గురుకులాలతో పాటు మధ్యాహ్న భోజనం తో చాలామంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. రెండు రోజుల క్రితం జమ్మికుంట కస్తూరిబా పాఠశాలలో 10 తరగతి చదువుతున్న నిత్యశ్రీ అనే విద్యార్థిని పాఠశాల నిర్లక్ష్యంతోనే మరణించిందని, ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒక్కో విద్యార్థిపై లక్ష ఇరవై ఐదు వేలు వెచ్చించి వారికి నాణ్యమైన విద్యతో పాటు భోజన సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు. నాణ్యమైన భోజనం అందించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని కూడా హైకోర్టు మొట్టికాయలు వేసిన మార్పు రావడంలేదని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఎక్కువ శాతం దళితులు, బీసీలు ఉంటారని ప్రభుత్వంపై నమ్మకంతో విద్యార్థులను పాఠశాలలు చేర్పిస్తే ఇలా చేయడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు. అనంతరం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కు మధ్యాహ్న భోజనం సరిగా లేదని చూపించమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలపై నివేదిక తీసుకొని వెంటనే నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, నాయకులు కొలిపాక శ్రీనివాస్, చింత శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ నిధులకు విడుదలకు కృషి

### ఐటిఐ పూర్తి చేసుకున్న విద్యార్థులకు నేరుగా పాలిటెక్నీక్ అనుమతించాలి

### ప్రైవేటు ఉద్యోగులకు హెల్త్ కార్డుల జారీకి కృషి చేస్తా..

### గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 27,(ప్రజాజ్యోతి) రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదలకై కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం గజ్వేల్ పట్టణంలో పలువురు ఉపాధ్యాయులను, ,పట్టభద్రులను కలిసి రానున్న పట్టభద్రుల గుర్తు చేశారు. కొన్ని లక్షల మంది విద్యార్థులను ఇంజనీర్లుగా డాక్టర్లుగా తీర్చిదిద్దామని ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న విద్యావంతుడైన తనను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ కోరారు.తాను ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే ప్రభుత్వ వేతనాన్ని నిరుపేద విద్యార్థులు,ఉద్యోగుల అవసరాల కోసం ఒక నిధి ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి విచ్చిస్తానని





ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ,నిరుద్యోగ ప్రైవేటు యాజమాన్యాల సమస్యలు సమస్య లు తెలిసిన వ్యక్తిగా విద్యా రంగ సంస్థల నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను ఆశీర్వదించి మండలికి పంపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవలతో పాటు మినిమం బేసిక్ శాలరీ అమలకు కృషి చేస్తారని పేర్కొన్నారు.ఐటిఐ మొదటి సంవత్సరం పూర్తిచేయనుకున్న విద్యార్థులను నేరుగా రెండవ సంవత్సరం లోకి పోలిటెక్నీక్ లో అనుమతివ్వాలనే డిమాండ్ ఉందని,ఐటిఐ విద్యార్థులకు (సి బి టి) కంప్యూటర్ బేస్ డ్ టెస్ట్ బదులు (పి పి టి) పెన్ పేపర్ టెస్ట్ కు అనుమర్తించాలని డిమాండ్ ఉంది వారి సమస్యలు పరిష్కరించుకోడానికి కృషి చేస్తామని అన్నారు.ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన సకాలంలో పెంచేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.పట్టభద్రులకు మోసటగా నిలవాలని సంకల్పంతో రానున్న పొట్టపతులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ విద్యారంగంలో క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ తెలంగాణ విద్యా రంగాన్ని అగ్రగమముగా నిలిపానని ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతోపాటు తన సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది ఉపాధ్యాయులకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.ఆంధ్ర కార్పొరేట్ కళాశాలలకు దీటు ఐటిటి లో అద్భుత ఫలితాలు సాధించాలని వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో లైబ్రరీలు స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య నిర్మూలనకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.317 జీవో ద్వారా వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు వారి వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.

## అంగన్వాడి పిల్లలకు యూనిఫాంల అందజేత

చొప్పదండి, నవంబర్ 27 ( ప్రజా జ్యోతి): చొప్పదండి లోని రాంనగర్ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు కౌన్సిలర్ జ్యోతి




రామకృష్ణ యూనిఫామ్స్ అందజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ పోషకాహార ప్రాముఖ్యత గురించి వివరించారు. పోషకార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా ప్రోగ్రామును మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మల్లీశ్వరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయం లో మాలాధారణలు

చొప్పదండి ,నవంబర్ 27 ( ప్రజాజ్యోతి): చొప్పదండి పట్టణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో అయ్యప్ప భక్తులకు మాలాధారణలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడిగె



వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా నేడు కరీంనగర్, చొప్పదండి కి చెందిన పలువురు భక్తులు అయ్యప్ప స్వామి దీక్షలను ఆలయ అర్చకులు బ్రహ్మ శ్రీ చరణాచార్యులు చే మాలధారణ తీసుకోవడం జరిగిందన్నారు. మాలాధారణ వేసుకునే భక్తులందరికి ఈ సంవత్సరం నుండి అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎలిగేటి రాములు, బత్తిని ప్రశాంత్, భక్తులు పాల్గొన్నారు.

## రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా హరీష్



చొప్పదండి, నవంబర్ 27 ( ప్రజాజ్యోతి): రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వన్నారం గ్రామానికి చెందిన జవ్వాజి హరీష్ ని నియమిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో మండలంలో పార్టీ పటిష్టతకు అందరినీ కలుపుకుంటూ కార్యక్రమాలు చేపడతామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## కాట్నపల్లిలో డయాబెటిస్ శిబిరం

చొప్పదండి, నవంబర్ 27 ( ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం కాట్నపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం



డయాబెటిస్ శిబిరం నిర్వహించారు. 105 మందికి షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 25 మందికి డయాబెటిస్ నిర్ధారణ జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రోగ్రాం చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి, క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, కార్యదర్శి రాజేష్ పవార్, గాజంగి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ ఆధార్ కార్డుతో భూమి రిజిస్ట్రేషన్

### నిందితున్ని అరెస్టు చేసిన పోలీసులు

కరీంనగర్ క్రైం, నవంబర్ 27,ప్రజాజ్యోతి, కరీంనగర్ లో నకిలీ ఆధార్ కార్డుతో భూమి రిజిస్ట్రేషన్ చేసుకొని ఆ భూమిని అమ్ముకున్న వ్యక్తిని బుధవారం కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు, కరీంనగర్ రూరల్ సిఐ ప్రదీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన సామిండ్ల పద్మ ప్రియకు బొమ్మకల్ గ్రామ శివారులో 6 గంటల స్థలం ఉంది, ఆమె చనిపోయిన అనంతరం తప్పుడు ఓటర్ ఐడి కార్డుతో గుర్తు తెలియనీ మహిళను సామిండ్ల పద్మప్రియ గా చూపిస్తూ ఆరు గంటల భూమిని కరీంనగర్ లోని మారుతి నగర్ కు చెందిన పుట్టపాక శ్రీనివాస్ తన పేరిట రిజిస్ట్రేషన్ చేసుకుని ఆ తర్వాత ఇతరులకు అమ్మాడు,భూమిని తప్పుడు ఆధార్ వివరాలతో మరొకరు డాక్యుమెంట్ చేసుకున్న ఉదంతం బయటపడడంతో పుట్టపాక శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు,.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

గోదావరిఖని , నవంబర్ 27(ప్రజాజ్యోతి) రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగురవేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుట్టముక్కల సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశం



నిర్వహించారు.110 క్రియాశీల సభ్యత్వం నమోదు చేసిన 100 మంది ముఖ్యమైన కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి క్రియాశీల కార్యకర్తల ఫామ్స్ సమర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పార్టీ ఆత్యంత బలంగా ఉందని,రానున్న గ్రామ పంచాయతీ,మున్సిపల్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలని,సమిష్టిగా పనిచేసే పార్టీ జెండాను ఎగరవేయాలని సూచించారు.ప్రతి కార్యకర్త ఇంటింటికీ తిరుగుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని కోరారు.ప్రజలందరూ కూడా పార్టీ వైపు చూస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాజీపేట శివాజీ,స్టేట్ మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమవారపు లావణ్య,బిజెపి నాయకులు పెద్దపల్లి రవీందర్,దాసరి శ్రీనివాస్,ముకిరి రాజు,సుల్వ లక్ష్మీనర్సయ్య,మహవాది రామన్న,జనగామ శివరామ కృష్ణ,గోపగాని నవీన్ గౌడ్,ఆకుల శశికుమార్, జి.మంజుల,వసంత, లక్ష్మి,గంద్ర స్వరూప,పాలకుర్తి మల్లేష్, బూడిద రమేష్,సురేష్,చుక్కల రాములు,లింగం నాయక్ పాల్గొన్నారు.

# కెఓసిలో ఆత్మీయ అభినందన సభ

## కెఓసి ఉత్పత్తి, రవాణాలో ముందడుగు

టేకులపల్లి / నవంబర్ 27, ప్రజాజ్యోతి :
ఇల్లందు ఏరియా కోయగూడెం ఉపరితల గనిలో బుధవారం ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జియం జాన్ ఆనంద్ మాట్లాడుతూ



కోయగూడెం ఉపరితల గని ఉద్యోగులు ఎంతో క్రమశిక్షణ, రక్షణ సూత్రాలను పాటిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని గడువుకు ముందే చేదించడంలో సంస్థలో వారు ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు. ఇటు రక్షణలోనే కాకుండా పర్యావరణ పరమైన అంశాలపై ఎన్నో అవార్డులను అందుకున్నారని, కెఓసి గనిలో ఉత్పత్తి, రవాణాలో ముందడుగు గా ఉందని తెలిపారు. అదే విధంగా ఇల్లందు ఏరియాకు కోయగూడెం ఉపరితల గని ఒక తలమానికంగా ఉందన్నారు. ఇదే పనితీరును భవిష్యత్తులో కూడా కనబరుస్తూ ఇల్లందు ఏరియాకు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం కేఓసి అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు జియంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, డిజియం పర్సనల్ జివి మోహన్ రావు, గని మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్, యూనియన్ నాయకులు కొంగర వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, అశోక్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ కట్టించండి కలెక్టర్ సారు..

భద్రాచలం టౌన్ / నవంబర్ 27 (ప్రజాజ్యోతి ) :
భద్రాచలం పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్నకూనవరం రోడ్డులో గల







బాలికల వసతిగృహం ప్రహరీ గోడ కూలిపోయి నెలలు గడుస్తు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము. కలెక్టర్ సారు .. మాకు రక్షణ కల్పించండి అంటూ వసతి గృహం బాలికలు ప్రాధేయపడుతున్నారు . గ్రీన్ మ్యాట్ క్లాత్ వలన మాకు రక్షణ లేక బిక్కుమంటూ రోజులు గడుపుతున్నాము .సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసి హాస్టల్ ప్రహరీ గోడ కట్టించి మాకు రక్షణ కల్పించండి అంటూ వసతి గృహం బాలికలు వేడుకుంటున్నారు .

# ఆటో వర్కర్స్ యూనియన్ భద్రాద్రి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా అనిల్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ

కొత్తగూడెం/ నవంబర్ 27 ( ప్రజాజ్యోతి ) :
ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రకటించారు. బుధవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ జరిగిన నూతన కౌన్సిల్ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా



అధ్యక్షులుగా అనిల్ (అశ్వారావుపేట), ప్రధాన కార్యదర్శిగా మర్రి కృష్ణ (కొత్తగూడెం), ఉపాధ్యక్షులుగా బడుగు భాస్కర్, విజ్జి, ఆరెల్లి కృష్ణ, పుట్ట లక్ష్మణ్, ముక్కెర లక్ష్మణ్, సహాయకార్యదర్శులుగా జోసెఫ్, బాబు జానీఖాన్, షాకీర్, అక్బర్ హుస్సేన్, ఆర్గనైసింగ్ కార్యదర్శులుగా కోటేశ్వర్ రావు, శివ, సురీంనేని జనార్దన్, వీర్ల దుర్గ, జలీల్ లను ఎన్నుకున్నట్లు జమలయ్య తెలిపారు, వీరితోపాటు 47మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలపై నూతన కమిటీ సభ్యులు స్పందిస్తూ వారి సమస్యల పరిస్కారం కోసం కృషిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడులు

సత్తుపల్లి నవంబర్27 ప్రజా జ్యోతి.
మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి ఘనంగా



జరిగింది. బుధవారం శివాలయంలో 41 ఒక్కరోజు దీక్షలో వుండి,ఈ రోజున శివాలయంలో స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సుమారు 40 మంది భక్తులు మేళతాళాలతో గ్రామంలోని ఊరేగింపు చేపట్టారు. శబరిమలై వెళ్లేందుకు సిద్ధము కాగా గ్రామంలో ఉన్న భక్తులు,గ్రామ ప్రజలు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మండలంగా చేస్తూ జీవో విడుదల చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

భద్రాచలం టౌన్ / నవంబర్ 27 (ప్రజాజ్యోతి ) :
భద్రాచల పట్టణాన్ని మండలం గా ఏర్పాటు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీవాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం భద్రాచలం నియోజకవర్గం ఎంతో నష్టపోయిందని, ఆ తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు భద్రాచలం అభివృద్ధిని ఆమడ దూరంలో ఉంచిందని, అభివృద్ధి విషయాన్ని పక్కన పెడితే ఒక గ్రామపంచాయతీగా ఉన్న భద్రాచలం పట్టణాన్ని మూడు పంచాయతీలుగా విభజిస్తూ జీవో విడుదల చేసి భద్రాచల పట్టణాన్ని ముక్కలుగా విభజించే ప్రయత్నం చేశారని. ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మూడు పంచాయతీల జీవో కు వ్యతిరేకంగా ఆ జీవో రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోర్టును సైతం ఆశ్రయించడం జరిగిందని. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గంనీ అభివృద్ధి



చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, కాంగ్రెస్ పార్టీ చెప్పిందంటే చేస్తుంది అని ఈ జీవో ఒక ఉదాహరణ అని, ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో భద్రాచలాన్ని ఒకే మండలంగా, ఆ మండలంలో భద్రాచలం ఒకే గ్రామపంచాయతీగా ఉంచటం భద్రాచల ప్రజలందరూ ఎంతో హర్షించదగ్గ విషయమని, భద్రాచల గ్రామానికి గ్రామపంచాయతీ ఎన్నికలు, మండల పరిషత్ ఎన్నికలు జరిపేందుకు ఈ జీవో ద్వారా పరిష్కారం చూసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క కి,మంత్రి వర్యులు సీతక్క కి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, తుమ్మల నాగేశ్వరరావు గాకి, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, భద్రాచలం ప్రాంత సమస్యను సీఎం దృష్టికి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజల సమస్యను పరిష్కారం చూపే దిశగా నడిపించిన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుకి, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్యకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ విషయంపై హర్షం వ్యక్తం చేసిన వారిలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్,బ్లక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్,ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, బీసీ సెల్ నాయకులు రాగం సుధాకర్, %=+% సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ , మగపు రాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# భద్రాచలం మండలంగా ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

భద్రాచలం టౌన్ / నవంబర్ 27(ప్రజాజ్యోతి ):
భద్రాచలం మండలంగా పునరుద్ధరణ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్కకి కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు





తెలిపారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు సూచన మేరకు పార్టీ మండల ముఖ్య నాయకులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం భద్రాచల%శీ% మండలాన్ని రద్దుచేస్తూ భద్రాచల పట్టణాన్ని మూడు గ్రామ పంచాయతీలుగా విభజించి అభివృద్ధికి ఆమడ దూరంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిపిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న ఈ దేవాలయాన్ని అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నటువంటి ఈ తరుణంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క ని కలిసి భద్రాచలాన్ని ఒకే పంచాయతీగా ఉంచాలని, మండలంగా మరల పునరుద్ధరణ చేయాలని కోరడంతో వెంటనే మంత్రి స్పందించి ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులైన రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే వారు సానుకూలంగా స్పందించి భద్రాచలాన్ని మండలము గాను, మూడు పంచాయతీలుగా విభజించినటువంటి భద్రాచలాన్ని ఒకే పంచాయతీగా జీవో నెంబర్ 67 విడుదల చేసినందుకు భద్రాచలం పట్టణ ప్రజలు ముఖ్యమంత్రి కి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్కకి, దీనికి కృషి చేసినటువంటి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల నాయకులు రత్నం రామా కాంత్, రాజీవ్, అరికెల తిరుపతిరావు, చింతాడి చిట్టిబాబు,భీమవరం వెంకటరెడ్డి నర్రా రాము తదితరులు పాల్గొనారు.

# హలో మాల చేలో హైదరాబాద్

ప్రజా జ్యోతి మధిర
హైదరాబాదులో డిసెంబరు 1న జరుగు మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని లక్షలాదిగా తరలిరావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర కో చైర్మన్ మదిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు ముదిగొండ మండలంలో వెంకటాపురం చిరుమర్రి సువర్ణపురం గోకినేపల్లి ఖానాపురం బాణాపురం తదితర గ్రామాల్లో లింగాల రవికుమార్ పర్యటించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్ల ఫలాలు ప్రతిభ ఆధారంగా దళితులు ఉమ్మడిగా అనుభవించాలని ఎస్సీ రిజర్వేషన్లను ప్రస్తుత జనాభా ప్రాతిపదికన 15% నుండి 20% పెంచాల్సిన అవసరం ఉందని లింగాల రవికుమార్ అన్నారు మాదిగ



సోదరుల అభివృద్ధిని మాలలు అడ్డుకోలేదని మాదిగలు మరియు ఇతర కులాల చైతన్యం అభివృద్ధి హక్కులకై ఐక్య ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర మాలలకు ఉన్నదని భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు మాలల సింహగర్జన పోస్టర్ ను ముదిగొండ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ ఉండేటి శ్రీనివాసరావు ఉద్యోగ ఉద్యోగ సంఘ నాయకులు తోటమల సీతారాములు మండల కన్వీనర్ కొమ్ము నరసింహారావు మదిర నియోజకవర్గ కో కన్వీనర్ కామాల రామనాథం ఖానాపురం మాజీ సర్పంచ్ మాలోజి ఉషాగోవింద్ ముడుసు రవి వేల్పుల లక్ష్మణరావు జట్టి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సంతాపం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, శ్రామిక వర్గ పోరాటాలకు తీరని లోటని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు పోటు ప్రసాద్

## ఆయన అకాల మరణం బాధాకరం దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
రాజకీయాల్లో నిబద్ధత కలిగిన నాయకుల్లో పోటు ప్రసాద్



ఒక్కరని ఆయన అకాల మరణం తనను కలిచి వేసిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీలో ప్రస్తుతం ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఉన్న ఆయన ఆ పార్టీ తరుపున అనేక ప్రజా సమస్యల పై పోరాడి విజయం సాధించారని కొనియాడారు. పోటు ప్రసాద్ మరణం సీపీఐ పార్టీతో పాటు ఆయన్ను అభిమానించే అన్ని వర్గాలకు లోటు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్ధించినట్లు తెలిపారు.

# పోటు ప్రసాద్ మృతికి ఎంపీ వద్దిరాజు సంతాపం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ హఠాన్మరణం పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దిగ్భ్రాంతి చెందారు. ఆయన మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. పోటు ప్రసాద్ విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టుగా ఉంటూ.. పీడిత, తాడిత వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పడ్డారని ఎంపీ రవిచంద్ర నివాళులు అర్పించారు. ప్రసాద్ తల్లిదండ్రులు, అన్నదమ్ములు అంతా



కమ్యూనిస్టుల ఉంటూ.. ఎర్రజెండా నీడలో నిబద్ధతగా పని చేశారని కొనియాడారు. ప్రసాద్ కుటుంబ సభ్యులకు, సీపీఐ శ్రేణులకు ఎంపీ రవిచంద్ర ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# 'పోటు ప్రసాద్'కు ఘన నివాళి అర్పించిన సిపిఐ భద్రాద్రి జిల్లా సమితి

**కన్నీరుపెట్టిన కూనంనేని.....శోకసంద్రంలో సిపిఐ శ్రేణులు**

కొత్తగూడెం / నవంబర్ 27 ( ప్రజాజ్యోతి ) :
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ (63) ఖమ్మంలో గుండెపోటుతో బుధవారం ఉదయం మృతి చెందారు. మృతదేహాన్ని పార్టీ శ్రేణులు, అభిమానుల సందర్శనార్ధం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం 'గిరిప్రసాద్ భవన్'లో ఉంచారు. మృతదేహాన్ని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సందర్శించి నివాళు లర్పించారు. ప్రసాద్ మృతి పట్ల సంతాపాన్ని ప్రకటించి, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి, యువజన సంఘం నాయకుడిగా,



ఏఐటీయూసీ నాయకుడిగా, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పార్టీకి, ప్రజా సంఘాలకు యెనలేని సేవలందించిన మచ్చలేని నాయకుడు పోటు ప్రసాద్ అని, అయన ఆకస్మిక మృతి తీవ్ర ద్రిగ్భాంతికి గురిచేంసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 29న ఖమ్మంలో జరిగే అంత్యక్రియలకు పార్టీ, ప్రజాసంఘాల శ్రేణులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, ఎస్ డి. సలీం, సారెడ్డి పుల్లారెడ్డి, రావులపల్లి రవికుమార్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, నాయకులు వట్టికొండ మల్లికార్జునరావు, వాసిరెడ్డి మురళి, జి రామకృష్ణ, మైనార్టీ సంఘం నాయకులు, కొత్తగూడెం ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి తదితరులు మృతదేహాన్ని సందర్శించిఘన నివాళులర్పించారు.

# స్ట్రక్చర్ సమావేశాలలో కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి -సీఐటీయు

కొత్తగూడెం సింగరేణి/ నవంబర్ 27 (ప్రజాజ్యోతి ) :
నేడు సింగరేణి కార్మికుల సమస్యలపై జరగబోవు డైరెక్టర్ స్ట్రక్చర్ సమావేశాలలో కార్మికులు చాలా రోజుల నుండి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జెబీసీసీఐ మెంబర్ మంద నరసింహారావు డిమాండ్ చేశారు. బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన



మాట్లాడుతూ ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి కార్మికులకు కార్మిక సంఘాల మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉండాలన్నారు. చాలా రోజుల తర్వాత జరుగుతున్న ఈ స్ట్రక్చర్ సమావేశాలలో కార్మికులకు ఆర్థిక నష్టం చేసే అంశాలను తొలగించి, సొంతంటి అమలు కొరకు ముఖ్యంగా చర్చించి పరిష్కరించాలని అన్నారు.

# రాయపూడి జయశంకర్ మృతదేహానికీ పూలమాల వేసి నివాళులర్పించిన కూరపాటి వెంకటేశ్వర్లు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
బుధవారం తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటు ఉపాధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు రాయపూడి జయకర్ రాత్రి 11:30 గంటలకు మృతిచెందారు.పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు అనంతరం కుటుంబ సభ్యులతో పొలిటి బ్యూరోసభ్యులు బక్కని నరసింహులు మాట్లాడి ఓదార్చడం జరిగింది. కుటుంబానికి అండగా ఉంటామని జయకర్ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. జయకర్ మరణం పట్ల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు టీటీడీ బోర్డు మెంబర్ నన్నూరు నర్సిరెడ్డి పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తీవ్ర దిగ్భ్రాంతిని సంతాపాన్ని తెలియజేశారు పరామర్శించిన వారిలో పార్లమెంటు నాయకులు గుత్తా. సీతయ్య పార్లమెంట్ అడాకుమిటి సభ్యులు వడ్డెం. విజయ్ నగర నాయకులు గుండె పిన్నినాగేశ్వరావు తాళ్లూరి శ్రీనివాసరావు బాతరాజు కనకయ్య కందిబండ నరసింహా రావు ఎస్ వి రమణ కామినేని శ్రీనివాసరావు రాము తదితరులు పాల్గొన్నారు.



## శివుడికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించిన

# తాండ్ర వినోద రావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
బుధవారం కార్తీక మాసం సందర్భంగా పాత ఎస్పీ ఆఫీసు



రోడ్డు సుగ్గుల వారి తోట శివాలయం నందు శివుడికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి ఖమ్మం పార్లమెంటు పోటీ చేసిన అభ్యర్థి తాండ్ర వినోద రావు, బిజెపి జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా శివాలయంలో పూజలు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అందరికీ శుభం కలగాలని కోరారు. మహారాష్ట్రలో బిజెపి కూటమి అధికారంలోకి రావటం చాలా సంతోషకరమైనదని ప్రజలందరూ కూడా బిజెపి వైపు చూస్తున్నారని రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం ఏర్పడాలని ప్రజలకు మంచి జరగాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్, పిల్లలమర్రి వెంకట్, దార్న శంకర్ , ఉదరి రాధాకృష్ణ, మొరం కిరణ్ కుమార్, కాకుమాను నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవన స్థితిగతులపై అధ్యయనం

జడ్చర్ల నవంబర్ 27 (ప్రజా జ్యోతి)
రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న ట్రైనీ సివిల్ సర్వీస్ అధికారులు ఫీల్డ్ విజిట్ లో భాగంగా నియోజకవర్గంలోని నవాబుపేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని



తీగలపల్లి గ్రామంలో ప్రజల జీవన స్థితిగతులను అధ్యయనం చేశారు. ఈనెల 23న తీగలపల్లి గ్రామానికి చేరుకున్న అధికారులు ఆ గ్రామంలో నాలుగు రోజులపాటు నివసించి గ్రామంలోని ప్రజలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందుతున్న సదుపాయాలను గురించి, పథకాలను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలను, పాఠశాలలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని, అక్షయపాత్ర ఫౌండేషన్ వంటగదిని సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. మండలంలో సివిల్ సర్వీస్ అధికారుల పర్యటన పూర్తి కావడంతో మండల అధికారులు వారికి శాలువాలు కప్పి సన్మానం చేసి సాదరంగా వీడ్కోలు పలికారు.

## బీజేపీ క్రియాశీల సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి

ముధోల్,నవంబర్ 27 (ప్రజాజ్యోతి):
బీజేపీ కార్యకర్తల క్రియాశీల సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని ఆసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కు మార్ అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన



ముధోల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చే సిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ముధోల్ మండల బిజెపి ఆధ్వర్యంలో జనరల్ మెంబర్షిప్ బూత్ ఫా రాలను సేకరించారు.కార్యకర్తలు పార్టీ పటిష్టతకు సభ్యత్వ నమోదు ముఖ్య మైందని పేర్కొన్నారు. బీజేపీ పార్టీలో రాబోయే రోజుల్లో పదవుల కోసం క్రి యాశీల సభ్యత్వ నమోదు ముఖ్యమన్నారు.ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు .కోరిపోతన్న,సభ్యత్వ నమోదు ఇంచార్జీ సతీష్ రెడ్డి, నాయకులు తాటివార్ రమేష్ ,సంస్థగత ఎన్నికల ఇంచార్జీఉమేష్,సాయిరాం,తోపాటు తదితరులున్నారు.

## ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా మధ్య కాల్పులపై కీలకమైన పరిణామం

### కాల్పుల విరమణ ఒప్పందాన్ని ప్రకటించిన బైడెన్

న్యూఢిల్లీ, నవంబర్ 27(ప్రజాజ్యోతి): ఇజ్రాయెల్–హెజ్‌బొల్లా మధ్య కాల్పుల విషయంలో కీలకమైన పరిణామం చోటు చేసుకుంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం హెజ్‌బొల్లాతో కాల్పుల విరమణపై అంగీకారం కుదుర్చుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో ప్రకటించారు. 'ఇదొక శుభవార్త. నేను ఇజ్రాయెల్, లెబనాన్ నాయకులతో మాట్లాడాను. టెల్‌అవీవ్–హెజ్‌బొల్లాల మధ్య ఉత్కంఠభరిత పరిస్థితులకు ముగింపు చేకూర్చేందుకు అమెరికా చేసిన ప్రయత్నాలను వారు సమర్థించారు. ఇది ఒక మంచి అడుగు" అని బైడెన్ తెలిపారు.ఇక ఈ పరిణామంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా స్పందిస్తూ, ఈ ఒప్పందం ఎంతకాలం అమలులో ఉంటుందనేది లెబనాన్ వైఖరిపై ఆధారపడి ఉంటుందని అన్నారు. "మేము ఒప్పందానికి కట్టుబడి ఉ oటాం. కానీ ఉల్లంఘనల జరిగితే తగిన ప్రతిస్పందన ఇస్తాం. విజయం సాధించే వరకు మేము ఏకంగా పోరాటం కొనసాగిస్తాం" అని నెతన్యాహు స్పష్టం చేశారు.

# చనిపోతేగానీ స్పందించరా!?

మొదటిపేజీ తరువాయి..

మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. ఘటనపై భోజన విరామం తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు.



రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో తరుచూ భోజనం వికటిస్తుందని ప్రభాకర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపేట జిల్లా మాగనూరు జడ్పీ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 30 మంది విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పితో బాధపడగా.. వెంటనే వారిని మక్తల్ ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో వారం వ్యవధిలోనే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. ఇంతకు ముందు 20న ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వంద మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజనింగ్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల పాఠశాలలోనూ ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో చౌదరి శైలజ అనే విద్యార్థి పరిస్థితి విషమించి.. చివరకు చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. శైలజకు అక్టోబర్ 30న పాఠశాలలో వాంతులు విరేచనాలు కావడంతో వాంకిడి వైద్యశాలలో చికిత్స అందించారు. ఆ తర్వాత పరిస్థితి విష మించడంతో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసి మెరుగైనవైద్యం కోసం హైదరాబా ద్‌లోని నిమ్స్‌కు తరలించారు. దాదాపు 20 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందిన విద్యార్థిని గత సోమవారం తుదిశ్వాస విడిచింది.

# పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ లపై ప్రత్యేక దృష్టి..

### వీడియో కాన్ఫరెన్స్లో భారీ నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 27, (ప్రజాజ్యోతి)
ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టుల విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించామని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని నీటి ప్రాజెక్టుల స్థితిగతులు, పెండింగ్ ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చెల్లింపులు తదితర అంశాలపై రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయా శాఖల ఉన్నతాధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీసీకి మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టుల భూసేకరణ విషయమే ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తమను సంప్రదించాలని సూచించారు. దీనికోసం ప్రత్యేక అధికారులను నియమించామని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని చిన్న కాళేశ్వరం, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఇచ్చిన మాట ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్- 9,10,11, 12 మిగితా పని పూర్తి చేసేందుకు కావలిసిన నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని, డాటా ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల బ్యాంక్ ఖాతాలో రెండు రోజుల్లో డబ్బులు పడేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర అవసరాల మేరకు సన్న రకం ధాన్యం సేకరణ పకడ్బందీగా చేయాలని రైతుల ఖాతాల్లో రూపాయాలు 500 బోనస్ పడేలా ఏర్పాటు చేయాలని సూచించారు.సంక్షేమ హాస్టల్ లకు, రెసిడెన్షియల్‌హాపాఠశాలలు, చౌక ధరల దుకాణాలకు సన్న రకం బియ్యం అందిస్తామని చెప్పడం జరిగిందని, అందుకు గాను 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం అవసరం ఉంటుందని, ధాన్యం సేకరణ తక్కువ కాకుండా చూడాలని సూచించారు. సన్న వడ్లు ఎక్కువ మొత్తంలో కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున కొనుగోళ్లపై దృష్టి పెట్టాలని అన్నారు.

**84% చెల్లింపులు పూర్తి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ధాన్యం కొనుగోలు గురించి మంత్రికి వివరించారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఇప్పటివరకు 53,512 మెట్రిక్



టన్నుల సన్న రకాలు, 1,23,208 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 1,76,720 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు సుమారు 345 కోట్ల రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. మొత్తంగా 84 శాతం చెల్లింపులు పూర్తయ్యాయని, త్వరలోనే మిగతావి చెల్లిస్తామని అన్నారు. సన్న రకాల రైతులకు 11.18 కోట్ల రూపాయల బోనస్ చెల్లించామని తెలిపారు. గత మూడు రోజుల నుండి కొనుగోలు కేంద్రాలకు ఎక్కువ మొత్తంలో సన్నవడ్లు వస్తున్నాయని, నూరు శాతం కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాగ్యలక్ష్మి, డిఆర్డిఓ శ్రీధర్ హాజరయ్యారు.

# చదువే ఆయుధం...

### విద్యను ఎవరూ దొంగిలించలేరు .. పాఠశాల దేవాలయం వంటిది
### ఎంత డబ్బున్నా చదువుతోనే గుర్తింపు గౌరవం.. సర్వేల్ పూర్వ విద్యార్థులు అత్యున్నత స్థాయిలో ఉన్నారు
### విద్యార్థులు పాఠశాల, తల్లిదండ్రుల గౌరవాన్ని పెంచాలి
### 20 కోట్లతో నిర్మించిన సర్వేల్ గురుకుల పాఠశాల నూతన భవనాల ప్రారంభోత్సవం
### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 27, (ప్రజాజ్యోతి) :
చదువుతోనే సమాజంలో గౌరవం గుర్తింపు వస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలోని గురుకుల పాఠశాలలో 20 కోట్లతో నిర్మించిన నూతన పాఠశాల భవన సముదాయాలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ ఎంత డబ్బు ఉన్నా గుర్తింపు ఉండదని, ఉన్నత చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. విద్యార్థులను మంచి పౌరులుగా తయారు చేసే పాఠశాల దేవాలయం వంటిదని వివరించారు. సర్వేల్ గురుకుల పాఠశాలకు దేశంలోనే పేరు ప్రఖ్యాతులు ఉన్నాయన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న అనేకమంది పేద విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలుగా దేశ విదేశాలలోనూ రాణిస్తున్నారని తెలిపారు. 1971 నవంబర్ లో భూదాత మద్ది నారాయణరెడ్డి



44 ఎకరాల భూమి ఇవ్వడం, ఆనాడు ముఖ్యమంత్రిగా పని చేసిన పీవీ నరసింహారావు ఈ పాఠశాలను ప్రారంభించాడని గుర్తు చేశారు. ఆ పాఠశాలలో వచ్చిన ఫలితాల ను చూసిన ప్రభుత్వాలు అనేక గురుకుల విద్యాలయాలను స్థాపించాయని గుర్తు చేశారు. నేడు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన ఉన్నత చదువులను అందించాలని ఆశయంతో ప్రతి నియోజకవర్గంలో 300 కోట్ల రూపాయలను కేటాయించి అధునాతన గురుకులాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. మునుగోడు నియోజకవర్గం లోని కల్వలపల్లి గ్రామంలో నూతన గురుకులానికి శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. నియోజకవర్గంలోని 300 ప్రభుత్వ పాఠశాలల్లో సగటుల 50 మంది పిల్లలు మాత్రమే చదువుకుంటున్నట్లు తెలిపారు. కూలి ,వ్యాపారం చేసుకుంటున్న పేదలు సైతం తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేటు పాఠశాలలలో చదివిస్తున్నారన్నారు. అందుకే ప్రభుత్వం ఆలోచించి గురుకులాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి మండలానికి ఐదు గురుకులాల చొప్పున నియోజకవర్గంలో కనీసం 30 గురుకులాలను ఏర్పాటు చేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. సర్వేలు గురుకులంలో ప్రస్తుతం 640 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, వెయ్యి మంది చదువుకునేలా ఈ పాఠశాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరగా విద్యార్థులంతా చేతులెత్తి సరే అన్నారు.

**వందల ఏళ్ల నాటి భవనాలు చెక్కుచెదరలేదు**

టెక్నాలజీ లేని సమయంలోనే వందల ఏళ్ల క్రితం చార్మినార్, హైకోర్టు, ఉస్మానియా యూనివర్సిటీ, పలు ప్రాజెక్టులు, భవనాలను పూర్వీకులు ఎంతో పకడ్బందీగా నిర్మించారని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు. ఎన్నేళ్లయినా నాటి భవనాలు చెక్కుచెదరకుండా ఉండగా ప్రస్తుతం కడుతున్న భవనాలు కొద్ది కాలంలోనే కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫర్నిచర్ ఏనేళ్లయిన చెక్కుచెదరదు అన్నారు. నూతనంగా పాఠశాలలో నిర్మించబోయే డార్మెటరీ భవనానికి తానే డిజైన్ రూపొందిస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. అంతకుముందు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పాఠశాల యాజమాన్యం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎన్సిసి స్కౌట్ విద్యార్థులు స్వాగత



కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పాఠశాలలో ఏర్పాటుచేసిన భూదాత మద్ది నారాయణరెడ్డి, దిగువంగత ప్రధాని పీవీ నరసింహారావు, అబ్దుల్ కలాం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలకు స్థలం భవనాలు దానం చేసిన మద్ది నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను, పాఠశాలకు ఫర్నిచర్ అందజేసిన దివిస్ కంపెనీ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, ప్రిన్సిపల్ వెంకటేశం, భవనం నిర్మించిన కాంట్రాక్టర్ దేవేందర్ రెడ్డి, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న పూర్వ విద్యార్థుల సంఘం నాయకులను, ఉత్తమ ప్రతిభను చూపిన పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాలల కార్యదర్శి రమణ కుమార్, మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ, తహసిల్దార్ ఎం. కృష్ణయ్య, ఎంపీడీవో నరసింహారావు, మాజీ ఎంపీపీలు గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, వాంకుడోత్ బుజ్జి నాయక్, మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్, నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, దోనూరు జయపాల్ రెడ్డి, మందుగుల బాలకృష్ణ, ముద్దంగుల నరసింహ, పానుగోత్ బాలు నాయక్, గుత్తా శేఖర్ రెడ్డి, వెనుముల శంకర్ రెడ్డి, మానుపాటి సతీష్ కుమార్, పగిళ్ల యాదయ్య, బాలగోని చిన్న భిక్కులు, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు ఊహించని షాక్

మొదటిపేజీ తరువాయి..

ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ముఖ్యంగా, సచివాలయంలో అధికారుల వ్యక్తిగత సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ఉపయోగించడంపై పరిమితులు విధించడంతో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇది మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఉన్నతాధికారులు మంత్రులు విదేశీ పర్యటనలను కూడా నిలిపివేయాలని సీఎస్ నిర్ణయించారు. రాష్ట్ర ఖజానాపై భారం తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆఫీసు ఖర్చులు తగ్గించడం, కొత్త ఫర్నిచర్ కొనుగోలు పై కూడా ఆంక్షలు విధించారుఇదే సమయంలో, ప్రభుత్వ వాహనాల కొనుగోళ్లపై కూడా తాత్కాలిక నిషేధం విధించారు. నూతన వాహనాల కొనుగోళ్లకు సంబంధించి వచ్చిన ప్రతిపాదనలను తిరస్కరించాలని ప్రభుత్వ శాఖలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఇదిలా ఉంటే, అధికారుల వ్యక్తిగత ఎలక్ట్రానిక్ పరికరాలను కార్యాలయంలో చార్జింగ్ చేయడంపై కూడా సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. దీనిని ప్రభుత్వ వనరుల వినియోగం తగ్గించాలని చార్జింగ్‌పై కూడా ఉత్తర్వులు ఇచ్చారు.సీఎస్ నిర్ణయాలు ఇప్పుడు సచివాలయంలో చర్చనీయాంశంగా మారాయి. అనేక మంది అధికారులు, ఉద్యోగులు ఈ నిర్ణయాలను అర్థం చేసుకోలేకపోతున్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ వినియోగం లేకుండా పనులు ఎలా చేస్తాం? అనే ప్రశ్నతో చాలా మంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా, వ్యక్తిగత ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లను చార్జింగ్‌పై ఆంక్షలు ఎలా అమలు చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.సీఎస్ నిర్ణయాలు ప్రభుత్వ ఖర్చు తగ్గించడానికి తీసుకున్నా, ఆఫీసు పనితీరు



ప్రభావితమవుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సాంకేతిక పరికరాల ఛార్జింగ్ పై నిషేధం, ఖర్చులు తగ్గించడం వంటి నిర్ణయాలు రాష్ట్ర పాలనలో కొత్త మలుపుగా నిలవనున్నాయా? లేక ఉద్యోగుల అసంతృప్తికి కారణమవుతాయా? అన్నది వేచి చూడాల్సిందే.

## నియోజకవర్గఅభివృద్ధికి నిధులు ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

ప్రదర్శిస్తుందని, కేంద్ర నిధులు ఇచ్చి తమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. దేశంలోనే ప్రసిద్ధిగాంచిన చదువుల తల్లి బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికిరావాలని ఎమ్మెల్యే ఆహ్వానించారు.సీ ఎస్ఆర్ నిధులు,అంతర్ రాష్ట్ర రహదారుల నిర్మాణానికి నిధులు ఇవ్వడంతో పాటు, ఉపాధి హామీ పథకంలో పెద్ద మొత్తంలో నిధులు ఇవ్వాల్సిందిగాకోరారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సంబంధిత శాఖ మంత్రులకు తెలియజేసి ప్రత్యేక నిధులు కేటాయించేటట్లు చూస్తానని అన్నట్లు ఎమ్మెల్యే పటేల్ తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రధానికి వివరించినట్లు చెప్పారు.అనంతరం ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిశారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను కేంద్రమంత్రికి ఎమ్మెల్యే పటేల్ విన్నవించారు.

## ఆకర్షణీయమైన వేదికలుగా పర్యాటక కేంద్రాలు

మొదటిపేజీ తరువాయి..

34 జలవనరులను బోటు షికారు సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటోంది.ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్య విధానంలో (పీపీపీ) ఈ కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం.మొదటగా, హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్, సోమశిలలోని కృష్ణా నది బ్యాక్‌వాటర్‌లలో సరికొత్త బోటింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు సమాచారం. ఈ రెండు ప్రదేశాల్లో టెండర్ల ప్రక్రియ ముగిసిన తర్వాత, ప్రైవేటు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నారు.డిసెంబరు 4నుంచి స్పీడ్ బోట్లు, ఇతర సాహస జలక్రీడలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు పర్యాటక అభివృద్ధి సంస్థ వర్గాలు తెలిపాయి. రాష్ట్రవ్యాప్తంగా జలపర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు, పలు జిల్లాల్లో వాటర్ స్పోర్ట్స్ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు టూరిజం సంస్థ జలవనరులను ఎంపిక చేసింది.హుస్సేన్‌సాగర్, సోమశిల, కరీంనగర్ లోయర్‌మానేరు డ్యాం, రామప్ప చెరువు, లకారం, మధిర చెరువులు, నాగార్జునసాగర్‌లో కృష్ణా నది (హౌస్‌బోట్), బుద్ధవనం వద్ద కృష్ణా నది (హౌస్‌బోట్), గోదావరిఖని వద్ద గోదావరి నది, మహబూబ్‌నగర్, సిద్దిపేట కోమటిచెరువు, భద్రకాళి చెరువు, కోటిపల్లి రిజర్వాయర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మ సాగర్, కడెం రిజర్వాయర్ వంటి వివిధ జలాశయాలను జాబితాలో చేర్చారు. ఈ ప్రదేశాల్లో స్పీడ్ బోట్లు, డీలక్స్ బోట్లు, హౌస్‌బోట్లు, అలాగే పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు అందించే ప్రణాళికలు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో మధిర వద్ద జలక్రీడలతో పాటు కాటేజీలు, రెస్టారెంట్లు, పిల్లలు ఆడుకునే పరికరాల ఏర్పాటు కోసం టెండర్లు పిలిచారు. సంగారెడ్డి జిల్లా సింగూరు రిజర్వాయర్‌లో 25–30 మంది ప్రయాణించేలా డీలక్స్ బోట్లు, కాటేజీలు, కెఫెటేరియా, ఓపెన్ జిమ్ వంటి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఖమ్మం జిల్లాలో జమలాపురం చెరువు వద్ద కూడా పర్యాటకుల సౌకర్యాల కోసం టెండర్లు పిలిచారు. 20, 40 సీట్లతో బోట్లు, కాటేజీల నిర్మాణం చేపట్టేందుకు టెండర్లు ఏర్పాటు చేశారు.

## ఫోన్‌ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు

మొదటిపేజీ తరువాయి..

తీర్పునిచ్చింది. అయితే హైకోర్టు బెయిల్ రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం (అక్టోబర్ 24న) న్యాయస్థానం విచారణ చేసింది. జస్టిస్ బీవీ నాగరత్న , జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఛార్జ్‌షీట్ ఫైల్ చేసి మూడు నెలలు అయిన తర్వాత కూడా హైకోర్టు బెయిల్ ఎందుకు నిరాకరించిందని ధర్మాసనం ప్రశ్నిస్తూ.. తరుపరి విచారణను నవంబర్ 27కు వాయిదా వేసింది. ఈరోజు విచారణ జరిపిన సుప్రీం కోర్టు తదుపరి డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న తిరుపతన్నకు ఇటీవల హైకోర్టు బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. తిరుపతన్న దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం నిరాకరించింది. తిరుపతన్న ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆధారాలు ఉన్న నేపథ్యంలో బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967